


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
మంగళవారం| 07 | నవంబర్ | 2023 | పేజీలు : 13


# కరకట దమనులు పొంగులేటి, తుమ్మల

**- బిఆర్ఎస్ వెంటనే ప్రజలు**
**- తనపై వచ్చిన ఆరోపణలు నిరూపిస్తే ఆస్తి రాసిస్తా**
**- బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం, నవంబర్ 6(మనం బ్యూరో):** కరకట దమనులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని పరోక్షంగా సిఎం కేసీఆర్ ఆదివారం జరిగిన ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో విమర్శించినట్లు బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో జరిగిన విలేర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నయసూరి రాసిన కరటక దమనకులనే నీతి కథను ప్రస్తావించారు. ఈ కథలో రెండు గుంట నక్కల జిత్తుల ఉంటాయని, అవి తమ నటనతో ఎలాంటి వారినైనా మోసం చేస్తాయని, ఇప్పుడు పొంగులేటి, తుమ్మల కూడా అలాంటి నేతలేనని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో పోటీ చేసిన తొమ్మిది మంది బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోవడానికి వారిద్దరే కారణమని పేర్కొన్నారు. తుమ్మల ఎన్నికల్లో గెలవడం కోసం తనను వ్యక్తిగతంగా దూషిస్తూ దిగజారుతున్నారన్నారు. తాను చేపట్టిన అభివృద్ధి పనులను కూడా తుమ్మల తన ఖాతాలో వేసుకోవడానికి యత్నిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో ఒక్కటి నిజమని తేలినా తాను ముక్కు నేలకు రాస్తానని, తన ఆస్తిపాస్తులను ఖమ్మం ప్రజలకు రాసిస్తానని సవాల్ విసిరారు. ఆదివారం జరిగిన రెండు ప్రజా ఆశీర్వాద సభలు విజయవంతమయ్యాయని అన్నారు. బీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత, ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ..పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలో ప్రజల మధ్యకు వచ్చే వారిని నమ్మొద్దని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ డోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ముఖ్యనాయకులు ఆర్జేసీ కృష్ణ, జహీర్ ఆలీ, ఖమర్, తాజుద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, ఆకుల మూర్తి, డోకుపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

# పెండింగ్ సీట్లకు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

**వైరాకు రాందాస్, సత్తుపల్లికి మట్టా రాగమయి,**
**ఇల్లందుకు కనకయ్య, అశ్వారావుపేటకు ఆదినారాయణ**
**కొత్తగూడెం సిపిఐకి కేటాయింపు**

**ఖమ్మం, నవంబర్ 6(మనం బ్యూరో):** ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఐటింటిలో నాలుగింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. గతంలో పాలేరు, ఖమ్మం, మధిర, భద్రాచలం, పినపాక నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం విదితమే. తాజాగా సోమవారం రాత్రి వైరా, సత్తుపల్లి, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాలకు పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. వైరాకు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లికి మట్టా రాగమయి, ఇల్లందుకు కోరం కనకయ్య, అశ్వారావుపేటకు జారె ఆదినారాయణ పోటీ చేయనున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. పొత్తులో భాగంగా కొత్తగూడెం సీటును సిపిఐకి కేటాయించింది. సిపిఐ నుండి కూనంనేని పోటీ చేయనున్నారు.

# పచ్చని చెట్టు లాంటి నేను ఉండగా పరాయి నాయకులు పాలేరుకు అవసరమా..?

**మాటలు చెప్పే నాయకుడు కావాలా..**
**చేతలలో చూపే నాయకుడు కావాలా...**
**బిఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి**

**కూసుమంచి, నవంబర్ 6(మనం న్యూస్):** కూసుమంచి మండలంలో పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా ఉషారుగా సాగింది, సోమవారం జరిగిన ప్రచారంలో భాగంగా మల్లేపల్లి, జక్కేపల్లి, జక్కేపల్లి కాలనీ, హే రామన్ తండా, భగవాన్ తండా ,బూరెలు గుట్ట తండా, ఎర్రగడ్డ తండా, కొత్తూరు , తదితర గ్రామాల్లో విస్తృతంగా జరిగింది, ఈ సందర్భంగా జరిగిన సభలలో కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, పొడవు పొడవు మాటలు చెప్పే నాయకుడు గతంలో ఎంపీగా పనిచేశాడు.. ఈ ప్రాంత ప్రజలకు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు, పచ్చని చెట్టు లాంటి నేనుండగా, పరాయి నాయకులు పాలేరుకు వసరమా అని ప్రజలను కోరారు. మాటలు చెప్పే నాయకులు కావాలా, చేతలు చేసే నాయకులు కావాలా ప్రజలు తేల్చుకోవాలని పిలుపునిచ్చారు, పరాయి నాయకులు అవసరం ఈ పాలేరుకు లేదని తెలిపారు, ఏనాడైనా జక్కేపల్లి వచ్చాడా.. ఏ ఒక్కడికైనా సహాయం చేశాడా... మండలంలో ఏ గ్రామాలైన తిరిగారా , ప్రజలారా



ఆలోచించండని విజ్ఞప్తి చేశారు. నన్ను గెలిపించిన నాటి నుంచి నేను ఇక్కడే ఉన్నానా? లేదా ?.. మిమ్మల్ని అందరిని కలిశానా? లేదా?.. అని సభాముఖంగా ప్రజలను అడిగారు,. నాతోపాటు మీ గ్రామానికి నా కుటుంబ సభ్యులు కూడా సేవ చేశారు.. నిజమా కాదా అని ప్రజలకు అడిగారు. పాలేరులో ఎవరు కావాలో మీరే నిర్ణయించండి....అని 12లో..

# వయ్యారి భామ ఆగడాలకు అంతేలేదు...

**గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణ పనుల్లో అవినీతి**
**గెలిచిన నెల రోజుల్లోనే మున్నేరు కరకట్ట పనులు ప్రారంభిస్తాం**
**ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, నవంబర్ 6(మనం బ్యూరో):** ఖమ్మంలో 'వయ్యారి బామ' ఆగడాలకు అంతులేకుండా పోయిందని, తన హయాంలో డెబ్బై కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గోళ్లపాడు ఛానల్ పనులు ప్రారంభిస్తే దాన్ని నూట డెబ్బై కోట్లకు అంచనాలు పెంచుకుని వంద కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆ అవినీతిలో ఎవరి వాటా ఎంతో త్వరలోనే బయటకు వస్తుందన్నారు. సోమవారం ఉదయం స్థానిక 46, 47, 48 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక బొక్కలగడ్డ ప్రాంతం పేద ప్రజలు నివసించే ప్రాంతమని, సంవత్సరానికి ఒకసారి వచ్చే మున్నేరు వరదల వల్ల అస్థి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయని తెలిపారు. ఓట్ల కోసం ఎన్నికల నోటిఫికేషన్ కి ఒక్కరోజు ముందు మంత్రి హడావిడిగా శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నాడని, ప్రజల రక్షణ కోసం ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న మున్నేరు కరకట్ట నిర్మాణాన్ని తాను గెలిచిన నెలరోజుల్లోనే నిర్మాణ పనులను ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్

**ఖమ్మం, నవంబర్ 6:** స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కుపై చైతన్యం కల్గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం వుంటాయని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలోవుందో తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రయివేటు ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు




బెదిరింపులు, రాత్రి 10 తర్వాత ప్రచారం తదితర వాటిపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కలెక్టర్ అన్నారు.

కలెక్టర్ ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులతో ఫోటో దిగారు. సంతకాల ప్రచారంలో కలెక్టర్ సంతకం చేశారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, కళాశాల ఎలక్టోరల్ లిటరసి క్లబ్ కన్వీనర్ కె. రాజ్యలక్ష్మి, కళాశాల లెక్చరర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి శెట్టిపల్లి

**– బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్**



**ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు ఈ నెల 8న మండల కేంద్రంలోని కమ్మవారి కల్యాణ మండపంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున కార్యకర్తలతో కలిసి చేరేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం గల శెట్టిపల్లి వెంకటేశ్వరరావుకు మంచి ప్రజాధారణ గల నాయకుడిగా మండలంలో పేరుంది. ఆయన మొదటినుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ వస్తున్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉండి, మండలంలో కీలక నాయకుడిగా ఎదిగారు. శెట్టిపల్లికి మండలంలోనే కాకుండా తల్లాడ, జూలూరుపాడు మండలాల్లో కూడా మంచి పట్టు ఉంది. గత ఎన్నికల్లో వైరా నియోజకవర్గ నుండి ఇండిపెండెంట్ గా రాములు నాయక్ ను గెలిపించడంలో శెట్టిపల్లి కీలక పాత్ర వహించారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రాములు నాయక్ కు కాకుండా మదన్ లాల్ కు టికెట్ దక్కడంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. అదే జరిగితే మండలంతో పాటు వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కు బిగ్ షాక్ తగిలే అవకాశాలు ఉన్నాయి.

# సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా మద్దతు కోరిన తుమ్మల

**ఖమ్మం, నవంబర్ 6(మనం బ్యూరో):** ఈ ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీని కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావును, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ నా జీవితం కూడా అడవులతోనే ముడి పడి వుందని, ఇల్లందు, భద్రాచలం, గుండాల వంటి మారుమూల ప్రాంతాల్లో తాను చేసిన అభివృద్ధి, పేద ప్రజలకు కల్పించిన మౌలిక సదుపాయాలు మీ అందరికి తెలియంది కాదన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం మీరు ఏ ఆశయాల కోసం పోరాడుతున్నారో ఆ ఆశయాలను సాధించడం కోసం తాను సైతం మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో, ఖమ్మంలో జరుగుతున్న అరాచక పాలనను అంతమొందించడానికి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం పోటు రంగారావు మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ యస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఇటు దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తూ దివాలా తీయిస్తున్నాయని, ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ పార్టీ పోరాడుతుందన్నారు. అందుకే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడి గెలిచే పార్టీలకు, వ్యక్తులకు తమ మద్దతు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు అవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, సివై పుల్లయ్య, జి.రామయ్య, మనోహర్ రాజు, ఝాన్సీ, శిరోమణి, నావాల ఆజాద్, శ్రీనివాస్, చందు, మందా సురేష్, రాయల రవి కుమార్, బల్లేపల్లి వెంకటేశ్వర్లు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అందరికీ అభయం

**– నాచేపల్లిలో గడప గడపకు కాంగ్రెస్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి**



**నేలకొండపల్లి, నవంబర్ 6(మనం న్యూస్):** త్వరలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ లతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి కలుగుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అభయం ఇచ్చారు. సోమవారం రాత్రి నాచేపల్లిలో గడపగడపకూ వెళ్లి పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శీనన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత పథకాలను వివరించి హస్తం గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరి భద్రయ్య, మద్దినేని వీరయ్య, బేతాల శ్రీనాథ్, ముత్యాల రామకృష్ణ, విజయ్, అంజిని, నాగ ప్రసాద్, రామకృష్ణ, శ్రీనాథ్, లింగయ్య, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కల్లూరు టౌన్, నవంబర్ 6(మనం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం తల్లాడ మండల కేంద్రం, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలచే ఏర్పాటు చేసిన 2023-24 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా, ప్రతి సంవత్సరం లాగే, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు రానున్నట్లు అంచనా వేసినట్లు, అందుకు అనుగుణంగా గన్ని బ్యాగులు, తూకం, తేమ పరీక్ష యంత్రాలు సిద్ధంచేసి, నిల్వకు ఏర్పాట్లు చేసినట్లు, ట్రాన్స్పోర్టర్లు, మిల్లులు టై అప్ చేసినట్లు ఆయన తెలిపారు. మిల్లర్లచే కోతకు ఆస్కారం లేకుండా తూర్పారబట్టి, తాల్ లేకుండా, తేమ శాతం సరిచూసి, ఎఫ్ఏక్యూ నిబంధనల మేరకు ధాన్యం కేంద్రాలకు తేవాలన్నారు. ప్రతి కేంద్రంలో నీడకు షామియానా, కుర్చీలు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పన చేసినట్లు ఆయన తెలిపారు. ప్యాడి క్లీనర్లకు ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్స్ అన్ని కేంద్రాల్లో అందుబాటులో పెట్టనున్నట్లు ఆయన అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, సి గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 లు కనీస మద్దతు ధర ఉందని, నాణ్యమైన ధాన్యం తెచ్చి, కనీస మద్దతు ధర పొందాలని అన్నారు. ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ ల వద్ద వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి, ఇతర రాష్ట్రాల ధాన్యం ఇక్కడ



అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. త్వరలో రాబోయే ఎన్నికల పండుగలో ఓటు హక్కు వున్న ప్రతిఒక్కరు ఓటువేయాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులకు ఓటు ఉన్నది, ఎక్కడ ఉన్నది చూడడంపై అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేయించి, యాప్ పై చైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అతిధి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సత్తుపల్లి, నవంబర్ 6(మనం న్యూస్):** సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు గాను అతిధి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ప్రత్యేక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం 2023-24 విద్యాసంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న బోటని(01) పోస్టుకు సంబంధించి అతిధి అధ్యాపకుల నియామకాలు ది 09-11-2023 నాడు ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగులు 50% మార్కులు కలిగి ఉండాలని, నెట్/సెట్/ పిహెచ్డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 08-11-2023 సాయంత్రం నాలుగు గంటల లోపు తమ పూర్తి బయోడేటా ,ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కళాశాలకు హాజరుకావాలని కోరారు. మరికొన్ని వివరాలకు 9440476739 సంప్రదించగలరు కోరారు....

# ప్రభుత్వ మార్పునకు కృషి చేద్దాం

- కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి, తుమ్మలకేమా మద్దతు
- విశ్రాంత ఉద్యోగుల ఏకగ్రీవ తీర్మానం
- సమావేశానికి హాజరై సమస్యలు విన్న ప్రసాద్ రెడ్డి



**ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్):** నిరంకుశ తీరుతో ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బి ఆర్ ఎస్ సర్కారును సాగనంపి, కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేద్దామని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఈ ఆర్ ఆర్ రిసార్ట్స్‌లో సోమవారం జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల జిల్లాస్థాయి సమావేశానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి హాజరై .. వారి సమస్యలు విన్నారు. డీపీ రావట్లేదని, 5 శాతం ఐ ఆర్ అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తీర్మానించారు. తుమ్మలను కలిసి పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సమస్యలన్నీ పరిష్కరించుకుందామని అభయమిచ్చారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి సుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం బాధ్యులు చంద్రమోహన్, సిటిజన్స్ ఫోరం కన్వీనర్ ఎన్. కృష్ణమోహన్, నాయకులు శరత్, వేణు, సీతారామయ్య, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడుబాణోత్ మదన్ లాల్ ఎన్నికల ప్రచారం



**వైరా రూరల్, నవంబర్ 6(మనం న్యూస్):** నేడు వైరా మండలం లో వైరా నియోజకవర్గ బీఆర్‌యస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఉదయం 8 గంటలక గండగల పాడు, 9 గంటలకు స్నానాల లక్ష్మి పురం, 10 గంటలకు ముసలి మడుగు,11 గంటలకు కొండకుడెం, మధ్యాహ్నం 12 గంటలకు ఖాణాపురం,12:30 లాంచ్ బ్రేక్, మధ్యాహ్నం 2 గంటలకు గోవింద పురం, 3 గంటలకు గన్నవరం,సాయంత్రం 4 దచాపురం, 5 గరికపాడు, 6 గంటలకు లిగన్నపాలెం గ్రామాలలో జరిగే మదన్ లాల్ ఎన్నికల ప్రచారం లో బీఆర్ యస్ ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు కోరారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

... అసాంఘీక శక్తుల పట్ల అప్రమత్తం గా వుండండి
... కొత్తగూడెం ఎన్నికల ఇంచార్జి డీ ఎస్పీ రెహమాన్
... పాల్వంచలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**పాల్వంచ, నవంబర్ 6(మనం న్యూస్):** తెలంగాణా రాష్ట ఎన్నికల నేపథ్యంలో.. ప్రశాంత పూరిత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని కొత్తగూడెం డీఎస్పీ, కొత్తగూడెం ఇంచార్జి రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ లు అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛా పూరిత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అసాంఘీక శక్తుల పట్ల అప్రమతంగా వుండాలని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో భద్రాద్రి జిల్లా పోలీస్ యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా ఉంద న్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లోని సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా కొనసాగుతుందని స్పష్టంచేశారు. పోలీస్ కు ప్రజలు సహకరించాలని చెప్పారు. ఈ సందర్భంగా పట్టణ పుర వీదుల్లో భారీ రాలీతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ, కొత్తగూడెం ఇన్స్పెక్టర్ లు, ఎస్సలు,పారా మిలిటరీ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను మరిచిన పాలకులను ఓడిద్దాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**




**వైరా, నవంబర్ 6(మనం న్యూస్):** నవంబరు 30న జరగనున్న ఎన్నికల్లో ప్రజలను మరిచిన పాలకులను ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశ రాజకీయాలు, స్థానిక పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్తో ఒప్పందంతో ఈ ఎన్నికల్లో బరిలో దిగనుందని ఆయన తెలిపారు. వైరా నియోజక వర్గ భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశం సోమవారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో యమాల గోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ రాష్టంలో ప్రస్తుతం ఒక భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బిఆర్ఎస్ ఏకపక్ష విధానాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని విద్యా, ఉపాధి రంగాలను పూర్తిగా విస్మరించారని ఆయన తెలిపారు. పేపర్ లీకేజీలు, కాళేశ్వరం తదితర వ్యవహారాలతో కేసిఆర్ ప్రభుత్వం అప్రతిష్ఠ మూట కట్టుకుందన్నారు. కేంద్రంలోని బిజెపి విధానాలు దేశ ప్రజాస్వామ్యానికే ముప్పు తెస్తున్న నేపథ్యంలో వామపక్షాలు, ఇతర లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఇండియా పేరుతో దేశ వ్యాప్తంగా ఒక కూటమిగా పని చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో కూడా కలిసి పోటీ చేయాలని సిపిఐ, కాంగ్రెస్ నిర్ణయించుకున్నాయన్నారు. ఎన్నికల ఒడంబడికకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి కార్యకర్త పార్టీ నిర్ణయాన్ని శిరసావహించాలన్నారు. వైరా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించిన ఆ అభ్యర్థికి మద్దతుగా నిలిచి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైరా నియోజక వర్గ కార్యదర్శి యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, రావి శివరామకృష్ణ, జాగర్లమూడి రంజిత్, కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్రకుమార్, వివిధ మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# మీ వద్దకే అధికారులు...

## అక్కడిక్కడే సమస్యలు పరిష్కారం..!

- పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఇది నా హామీ
- ఇందిరమ్మ రాజ్యంతోనే మీ సమస్యలకు మోక్షం
- తిరుమలాయపాలెం మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి



**తిరుమలాయపాలెం, నవంబర్ 6(మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను మీ ఆశీస్సులు, దీవెనలు అందించి గెలిపించండి... నేను గెలిచి.. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చాక... మీ వద్దకే అధికారులను పిలిపిస్తా.... అక్కడిక్కడే మీరు ఎదుర్కొంటున్న సమస్యలను... న్యాయబద్ధమైన మీ కోరికలను పరిష్కారం చేయిస్తానని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రావిచెట్టు తండా, పడమటి తండా, హైదర్ సాయి పేట, జల్లేపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ ... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ... ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి ప్రతి గ్రామంలోనూ ఘనస్వాగతం లభించింది. ఆ కుటుంబానికి వారి బంధువులకు మాత్రమే న్యాయం చేకూరిందని ఆరోపించారు. కొడుకు, కూతురు, అల్లుడు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన సన్నిహితులే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగారన్నారు. అవినీతి బీఆర్ఎస్ను ఇంటికి సాగనంపి... మీ సమస్యలన్నింటికీ మోక్షం కలిగించే ఇందిరమ్మ రాజ్యానికి ప్రజలంతా ఓట్లు వేసి దీవించాలని కోరారు. గెలిచాక కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పాటు ఇంకా అనేక రకాల పథకాలను ప్రజలు దరిచేరుస్తామని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధి కూడా కాంగ్రెస్ హాయం లోనే జరిగిందనే విషయాన్ని మరోమారు గుర్తు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, బెల్లం శ్రీను, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్ తదితరులున్నారు.100కు పైగా కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

**కూసుమంచి :** మండలంలోని గైగోళ్లపల్లి, చింతలతండా గ్రామాలకు చెందిన 100కు పైగా కుటుంబాలు బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా చేరిన వారికి పొంగులేటి హామీ ఇచ్చారు. వీరంతా మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# జిల్లా స్థాయి జీయర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ విజేతలకు అభినందన



**పాల్వంచ, నవంబర్ 6(మనం న్యూస్):** పాల్వంచ థెర్మల్ రిక్రియేషన్ క్లబ్ లో సోమవారం జరిగిన జిల్లా స్థాయి జీయర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ –2023 బాడ్మింటన్ పోటీలో జూ ని య ర్ , సీనియర్ విభాగంలో సింగిల్స్, డబల్స్ కేటగిరిలో బాల, బాలికలకు సోమవారం పోటీలు నిర్వహించారు. జూనియర్ విభాగంలో రామ్ నచ్చేకేత్, గౌతమ్, కౌశల్, షయాన్, సీనియర్ విభాగంలో నోయల్, భవ్య, చరణ్, లిఖిత్, రోహన్, మహేష్, అమ్మాయిల విభాగంలో రోడా గ్రేస్, భావన, కార్తీక్ రెడ్డి, మసరాత్ లు విజేతలుగా నిలిచారు. వీరిని తీర్చిదిద్దిన కోచ్ సుజీస్, అఫజల్ లకు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జీయర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు

**–రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంత గత ప్రభుత్వాలదే**
**– ఏఐసిసి ప్రతినిధి ఖమ్మం పార్లమెంటరి నియోజకవర్గ మీడియా కో ఆర్డినేటర్ అనిల్**




**ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్):** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంత గత ప్రభుత్వాలదేనని తొమ్మిదిన్నర ఏండ్లు గా బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దగా చేసిన అభివృద్ధి ఏం లేదని ఆల్ ఇండియా కాంగ్రెస్ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదిన్నర ఏండ్లు గా అధికారంలో ఉండి అభివృద్ధి చేసి ఉంటే నేడు వేలకు వేలు పెట్టి ప్రచారాలు చేసుకునే అవసరం ఉండేది కాదు కదా అని ఎద్దేవా చేశారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మా ఉప ముఖ్యమంత్రి డి కే శివకుమార్ చెప్పిన విధంగా కర్ణాటక వచ్చి అభివృద్ధి ఏంటో చూడలని తెలిపారు. కాంగ్రెస్ అంటే ఒక్క కుటుంబానికో, ఒక్క సామాజిక వర్గానికో సంబంధించిన పార్టీ కాదు అన్ని కులాల మతాల సమ్మేళనం తో కూడిన పార్టీ అని అన్నారు. కార్ణటక ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలంగాణ లో కూడా అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ లు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు లు చేసిన అభివృద్ధి కి రంగులు అద్ది అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో జరిగిన అభివృద్ధి ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుమ్మల ప్రతి పక్ష ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే జిల్లా అభివృద్ధి కి బీజం పడిందని తెలిపారు. నేడు కార్పొరేషన్ ద్వారా కోట్ల రూపాయలు నిధులు వస్తుంటే కార్పొరేషన్ అభివృద్ధి చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అకాల వర్షాలు వస్తె ఖమ్మం జిల్లా మొత్తం మున్నేటిలో తేలియాడుతూ ఉంటదని రెండు పర్యాయాలుగా అధికారం లో ఉన్న బిఆర్ఎస్ మున్నేటి వాసుల ముంపు సమస్య తీర్చ లేకపోయిందని అన్నారు. ఒక్క మమత రోడ్డు తప్ప నగరంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ విధానం చేసేది గోరంత చెప్పేది కొండంత అన్నట్టుగా ఉందని తెలిపారు. రెండు పర్యాయాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఓట్లు అడగడానికి మొకం లేదని ఎద్దేవా చేశారు. ఏం అభివృద్ధి చేశామని ఓట్లు అడగలానే ధీమాలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారనేది నమ్మలేని నిజమని ఆయన అన్నారు. జిల్లాలో కీలంగ ఉన్న నాయకులు అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష కలిగిన పెద్ద నాయకులు కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ లో చేరారని అంతే కాకుండా నగరంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, కొంతమంది నాయకులు బి ఆర్ ఎస్ లో ఉండి కాంగ్రెస్ గెలుపునకు కట్టుబడి ఉన్నామని తెలుపుతున్నట్టు ఆయన అన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే రాష్ట్రంలో బి ఆర్ ఎస్ కు విఆర్ఎస్ ఖాయమనేది స్పష్టం అవుతోందన్నారు. ఇంటింటికి నళ్ళా నీళ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహ లక్ష్మీ పథకం, మైనారిటీ రుణాలు, బిసి బంధు, దళిత బంధు అమలు చేసి ఓట్లు అడగడానికి వస్తామన్న బి ఆర్ ఎస్ నాయకులు ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్ని మయ మాటలు చెప్పినా జిల్లా ప్రజలు విజ్ఞతతో ఓట్లు వేస్తారని తెలిపారు. అత్యధిక మెజార్టీతో తుమ్మల నాగేశ్వరరావు ను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మనోహర్ నాయుడు,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరావు,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు భీమవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు

**ఎర్రుపాలెం, నవంబర్ 6(మనం న్యూస్):** మండలంలోని భీమవరం గ్రామంలో గల వేమిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సిహెచ్ దుర్గ భవాని, ఎస్ తేజశ్రీ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి సుభద్రా దేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 5వ తేదీన కల్లూరు ఉన్నత పాఠశాలలో జరిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సబ్ జూనియర్ ఖోఖో పోటీలలో భీమవరం పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినిలు ఈనెల 15 నుండి 17 వరకు మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యయురాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిలను భవన నిర్మాణ దాత వేమిరెడ్డి వెంకటరెడ్డి, జెడ్పిటిసి శీలం కవిత, సర్పంచ్ జయలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణారావు, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు జి సత్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు విద్యార్థినీలను అభినందించారు.



## పాలేరులో గెలిపిస్తే ఖమ్మం నగరాన్ని రాజధానిగా ఏర్పాటు చేస్తా

**ఇండిపెండెంట్ అభ్యర్థి ఇస్లావత్ రాజేందర్**

**తిరుమలాయపాలెం, నవంబర్ 6 (మనం న్యూస్):** నన్ను గెలిపిస్తే ఖమ్మం నగరాన్ని రాజధానిగా చేస్తానని పాలేరు నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇస్లావత్ రాజేందర్ తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు వస్తారు ఏదో చేస్తారని కాకుండా నన్ను గెలిపిస్తే ఖమ్మం జిల్లాను రాజధాని దిశగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. మన పాలేరు నియోజకవర్గానికి ఎన్ని నిధులు మంజూరు అయ్యాయో వాటిని ఖర్చు చేసే క్రమంలో ఎక్కడెక్కడ అభివృద్ధి చేయాలో అనే విషయాలను అందరి ముందు చర్చించి అందరం కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకునే పద్ధతుల్లో తీసుకువస్తానని తెలిపారు. ప్రతి ఇంటికి అర్హతను బట్టి ఒక ఉద్యోగాన్ని కచ్చితంగా ఇస్తానని జరిగిన అవినీతిని బయటకు తీసి అవినీతి జరుగకుండా చూస్తానని పేర్కొన్నారు. డిజిటల్ లైబ్రరీ కోచింగ్ క్లాస్ స్టడీ హాల్స్ స్పోర్ట్స్ స్టేడియాన్ని విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తానని, నేను చెప్పింది చేయని పక్షంలో నాపై సివిల్ కేసు పెట్టండని పేర్కొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం



**ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఖమ్మం అభివృద్ధి ప్రధాత కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఖమ్మం జిల్లా కోర్టులో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రచార కరపత్రాన్ని పంచుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు లాయర్లు లక్ష్మీనారాయణ, చార్లెస్, వెంకటేశ్వర్లు, ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమకారులు: షేక్ మస్తాన్,బట్టు రాజేందర్,దాసరి శ్రీనివాస్, సాయి, ప్రణయ్, కామ ప్రభకర్,ఐ. నరసింహారావు తదితులున్నారు.

## హెచ్.సి.ఎల్. క్యాంపస్ ప్లేస్ మెంట్ ఇంటర్వ్యూ లో ఆర్జేసి విద్యార్థులు ఎంపిక



**ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్):** ప్రముఖ బహుళ జాతి కంపెనీ లు కో ల్యాబ్రా,హెచ్. సి .ఎల్. లు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఖమ్మం నగరంలోని ఆర్జేసి కళాశాల విద్యార్థులు పాల్గొని ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాల లో ఎం.పి.సి.ఎస్. మూడవ సంవత్సరం చదువుతూ ఎంపికైన విద్యార్థులు ఎస్. కె.సల్మా, ఎన్ .సాత్విక లకు ఆయా ఉద్యోగాల ద్వారా వేతనంగా సంవత్సరానికి 3.4 లక్షల రూపాయలు లభిస్తుందని వెల్లడించారు.తమ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ధీటుగా ప్లేస్ మెంట్ సాధించడం గర్వకారణం అన్నారు. గతంలో కూడా తమ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు బహుళ జాతి సంస్థల లో ప్లేస్ మెంట్ లు సాధించి ఉన్నత హోదాలో స్థిర పడినట్లు తెలిపారు. వీటితో పాటు పలు ప్రభుత్వ, ప్రవేట్ కంపెనీలలో సైంటిస్టులు గా, ఉద్యోగులుగా,క్రీడా కారులు గా, కళాకారులుగా స్థిర పడినట్లు తెలిపారు.భవిష్యత్ లోనూ దీనిని కొనసాగించేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటిలాగే వారి సలహాలు సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, టి.పి. ఒ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'పాలేరు నియోజకవర్గ'ముఖ్యుల సమావేశం

**– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం రూరల్, నవంబర్ 6(మనం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పాలేరు నియోజకవర్గ ముఖ్యుల సమావేశం నేడు 10 గంటలకు ఖమ్మం లోని గిరి ప్రసాద్ భవన్ లో జరగనుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి పార్టీ , ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్యులు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు కామ్రేడ్ భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ కామ్రేడ్ మహమ్మద్ మౌలానా హాజరవుతున్నారన్నారు.

# బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు



**బోనకల్ ,నవంబర్ 6(మనం న్యూస్):** బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే వైద్యసేవలు అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు కొనియాడారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్స్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతంగా ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంపుకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. సిపిఐ నాయకులు అమరజీవి తూము ప్రకాశరావు పేదలకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన ప్రాణాన్ని సైతం అర్పించారన్నారు. ప్రకాశరావు కుటుంబీకులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు, సానుభూతి పరులు ఆయన ఆశయాలను కొనసాగించడం గొప్ప విషయమన్నారు. ఏ ప్రభుత్వాలు అయినా విద్య, వైద్య విషయంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడం లేదని, ఈ తరుణంలో మంచి సదృశ్యంతో బిపీ,షుగర్, క్యాంపును రూపొందించి పేద, మధ్య తరగతి వారికి నాణ్యమైన వైద్యపరీక్షలు, మందులు పంపిణీ చేస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు కొనియాడారు. కోవిడ్ మహామ్మారి అనంతరం ఆరోగ్యవంతులుగాకూడా బిపీ, షుగర్, పక్షవాతం తదితర అనారోగ్య బాధితులవుతున్నారన్నారు. అనియంత్రిత మధుమేహంతోప్రమాదకర గుండె, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు సంభవించి తీవ్ర అనారోగ్యపాలు చేస్తున్నాయన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై అప్రమత్తంగా బిపీ, షుగర్ను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. వీటిలో ఎక్కువగావయస్సుతో సంబంధం లేకుండా బిపి, షుగర్ సమస్యలు అత్యధిక మందిని వేధిస్తున్నాయన్నారు. ఈ మందులు ఖర్చు నెలకు రూ. 1,000 నుండి రూ. 5 వేలు పైగా ఉంటుందని, ఈ ఖర్చును సామాన్య ప్రజలు భరించలేకున్నారన్నారు. ఈ నేపథ్యంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడం అభినందనీయమన్నారు. క్యాంపులో ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్, డి సాయికుమార్ లు వైద్యసేవలు అందించగా, కంటి వైద్యులు సూతగాని శ్రీకాంత్ కంటిపరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లను పంపిణీ చేశారు. అనంతరం క్యాంపులో 100 మంది పేషంట్లకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, ఆర్ఎంపీడబ్ల్యూఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాథ్, క్యాంపు సహాయకులు యంగల గిరి, రాజేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని, బిఆర్ఎస్ పార్టీలను ఓడించండి

## సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు



**తిరుమలాయపాలెం, నవంబర్ 6 (మనం న్యూస్):** సిపిఐ ఎంఎల్ ప్రజాపం దా పాలేరు డివిజన్ ఎన్నికల జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు అధ్యక్షతన రాయల వెంకట్ నారాయణ భవనంలో జరిగినది. ఈ జనరల్ బాడీలో సిపిఐ ఎంఎల్ ప్రజాపం దా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. దైశంలో ప్రజాస్వామ్యం బ్రతికి బట్ట కట్టాలంటే బిజెపి, బిఆర్ఎస్ లను ఓడించే పార్టీలను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ జనరల్ బాడీలో పార్టీ జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వర్లు. సీనియర్ నాయకులు గుర్రం అచ్చయ్య. పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శివలింగం. ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లీద నాగేశ్వరరావు. జిల్లా సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు. ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు. టిపిటిఎఫ్ నాయకులు రాయల రవికుమార్. పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పులిగుజ్జు వెంకటస్వామి. ఎడ్లపల్లి నవీన్. మారుతి మల్లయ్య. చిర్రా బిక్షం. చేపల సత్యనారాయణ. ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు భాస్కర్ ని అత్యధిక ఓట్లతో గెలిపించండి



**మధిర,నవంబర్6(మనం న్యూస్):** మధిర అసెంబ్లీ నియోజకవర్గానికి సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న పాలడుగు భాస్కర్ పోటీ చేయుచున్నారు అని మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని కార్మిక రంగాలు మద్దతు తెలిపి, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిఐటియు మధిర నియోజకవర్గం కన్వీనర్ శీలం నరసింహారావు పేర్కొన్నారు. కార్మిక రంగాలు సమస్యలే ప్రధాన జెండాగా పోరాటాలు నిర్వహించిన సిపిఎం పార్టీ అభ్యర్థి పాలడుగు భాస్కర్ కు కార్మికులందరూ అండదండలు అందించాలని, కార్మికుల పక్షాన అనేక పోరాటాల నిర్వహించిన అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ ఆర్టీసీ, ఇలా అన్ని రకాల కార్మికుల సమస్యల పట్ల అనేక పోరాటాలు నిర్వహించిన సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధిర నియోజకవర్గంలోని కార్మికులందరూ ఓటు వేసి సహాయ సహకారాలు అందించాలన్నారు. పాలడుగు భాస్కర్ కార్మిక వర్గ పక్షపాతిగా, అంతేకాకుండా వ్యవసాయ రంగ, ఉద్యోగ, కూలీల, ఇలా అన్ని రంగాల తరపున అనేక ఉద్యమాలను నిర్వహించి పేద ప్రజల పట్ల అండగా ఉన్నారు. అట్లాంటి వ్యక్తి మధిర నియోజకవర్గానికి పోటీ చేయుచున్న సందర్భంగా ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును సుత్తి కోడలి నక్షత్రం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. ఈ సమావేశంలో మధిర పట్టణ మండల కార్యదర్శిలు పడకంటి మురళి వడ్రన్పు మధు, దోర్నాల విజయ్ పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం

.సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్



**తిరుమలాయపాలెం, నవంబర్ 6 (మనం న్యూస్):** సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు జరిగే అమరవీరుల వారోత్సవాల సందర్భంగా దమ్మయిగూడెంలో గ్రామములో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్మాట్లాడుతూ భారత విప్లవోద్యమ నేతలు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, గారినుండి మొన్న లింగన్న ఎన్కౌంటర్ వరకు అనేకమంది విప్లవ వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారనీ . ఈ అమర వీరుల ఆశయ సాధన కోసం మనమంతా పోరాడాలని కార్యకర్తల కు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఇఖఇఊ న్యూ డెమోక్రసీ మండల నాయకులు గాదె రామదాసు,గ్రామ నాయకులు కొమరయ్య,గొకినపల్లి రమేష్,శ్రీను,రవి, యాకూబ్,మౌలాలి, లాలూ,నాగమణి,అరుణ,నగేష్,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న అండర్-13 ఖమ్మం జిల్లా స్థాయి చెస్ పోటీలు

**సత్తుపల్లి టౌన్, నవంబర్ 6 ( మనం న్యూస్ ) :** ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ వీ కింగ్స్ చెస్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నవంబర్ 9న బి.గంగారంలోని సాయిస్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ ప్రాంగణంలో అండర్ 13 జిల్లా స్థాయి ఓపెన్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వనమా శ్రీనివాస్, జిల్లాస్థాయి సెక్రటరీ ఎస్ కె రఫి సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. నవంబర్ 9వ తేదీన గురువారం ఉదయం 9గం లకు పోటీలు ప్రారంభమవుతాయి. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 2010 జనవరి తర్వాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. విజేతలు హైదరాబాదు నందు నవంబర్ 10 నుండి 12 వరకు రెండు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి అండర్ 13 ఓపెన్ చెస్ పోటీలలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలియచేశారు. క్రీడాకారులు వారి వారి సొంత చెస్ బోర్డు, చెస్ పీసెస్ తో పాల్గొనవలెనని తెలిపారు. వివరాల కోసం 8978171448 కు సంప్రదించాలని టోర్నమెంట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు.

## ఆధార్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



**మధిర,నవంబర్6 (మనం న్యూస్):** మధిర అసెంబ్లీ స్థానానికి ఆధార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అంబోజి బుడ్డయ్య మాదిగ ఒక సెట్ నామినేషన్ సోమవారం దాఖలు చేశారు. మధిర నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి టికెట్ కేటాయించిన ఏకైక పార్టీ ఆధార్ అన్నారు ఆ పార్టీ అధ్యక్షులు.

## కేంద్ర బలగాల కవాతు



**ఏన్కూరు :** రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏన్కూరులో సిఆర్పిఎఫ్ బలగాలు సోమవారం కవాతు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి హెచ్ పి పెట్రోల్ బంక్, థియేటర్ వరకు కవాతు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కవాతు చేశారు. ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వైరా సీఐ సాగర్, ఏన్కూరు ఎస్ఐ బాదావత్ రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## సరిహద్దు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ బిపి గౌతమ్, జిల్లా ఎస్పీ విష్ణు వారియర్

**సత్తుపల్లి, నవంబర్ 06(మనం న్యూస్):** స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు సరిహద్దు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో సహకారం అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.టి.ఆర్., ఏలూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లి ఎన్నికలకు ఈ నెల 3న గెజిట్ నోటిఫికేషన్ విడుదలయి నామినేషన్లు పది వరకు స్వీకరించబడుచున్నాయని అన్నారు. ఈ నెల 30 పోలింగ్ చేపట్టబడునని ఆయన తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మధ్యం ప్రలోభాలను నియంత్రించి ఓటర్లు స్వేచ్ఛగా న్యాయబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేలా చర్యలు చేపడ్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలోని సత్తుపత్లి నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్లోని ఏలూరు జిల్లా, సత్తుపల్లి, మధిర, పాలేరు నియోజకవర్గాలు ఎన్టిఆర్ జిల్లాతో సరిహద్దులు కలిగి ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉండడంతో సరిహద్దు రాష్ట్రంలో నిల్వలు వుంచి అక్కడి నుండి తరిలించే నగదు, మధ్యం తరలించే అవకాశాలు ఉన్నాయన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని వేర్హౌస్లు, గోడౌన్లు, ఫంక్షన్ హాల్లలో తణిఖీలు చేపట్టి నిల్వలపై చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు మండలాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. అనుమానిత బ్యాంకు లావాదేవీలు, ఒక ఖాతా నుండి ఒకేరోజు పదికంటే ఎక్కువ ఖాతాలకు యుపిఐ ద్వారా నగదు బదిలీ, బల్క్ మొత్తంలో నగదుడ్రా పర్యవేక్షణ చేసి చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు గ్రామాల ప్రజలకు సి విజిల్ యాప్పై అవగాహన కల్గించి విస్తృత ప్రచారం ద్వారా చైతన్యన తేవాలన్నారు. సమావేశంలో ఖమ్మం పోలీసు కమీషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ, అంతర్రాష్ట్ర జిల్లాల సమన్వయం కొరకు, ఎన్నికలలో డబ్బు, మధ్యం నియంత్రణకు చర్యలకై సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాకు 266 కిలోమీటర్ల నిడివితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏలూరు, ఎన్టిఆర్ జిల్లాల సరిహద్దు ఉందన్నారు. 12 మేజర్ రహదారులపై చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు 24 గంటలు నిరంతర నిఘా పెట్టినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్ర జిల్లాల అధికారులు అవసరం దృష్ట్యా ఎక్కడ చెక్పోస్టులు ఏర్పాటు చేయాలో చేసి 24 గంటల నిఘా ఉంచాలన్నారు. పోలింగ్కు రెండు రోజుల ముందు సరిహద్దు గ్రామాల్లో పెట్రోలింగ్ చేపట్టాలని, అనుమానిత చర్యలు సోషల్ మీడియాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వెంటనే చర్యలు తీసుకోవాలనా ఆయన అన్నారు. సరిహద్దు రాష్ట్రాల అధికారులు ఒకరినొకరు తమ కాంటాక్ట్ నెంబర్లు ఇచ్చిపుచ్చుకొని అప్రమత్తంగా విదులు నిర్వర్తించాలన్నారు. సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆౌంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు, ఏఎస్ఆర్, చత్తిస్గడ్లోని సుఖుమా జిల్లాల సరిహద్దులు ఉన్నాయన్నారు. మద్యం రవాణాపై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ మధ్యం చాలా తక్కువ సీజ్ అవుతున్నట్లు దీనిపై గట్టి నిఘా పెట్టాలన్నారు. సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ, చెక్పోస్టులలో తణిఖీల డాటా ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తున్నట్లు తణిఖీలు సీరియస్గా చేపట్టాలన్నారు. సమావేశంలో ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు మాట్లాడుతూ, సరిహద్దు జిల్లాల సహకారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఎస్టిలు ఏర్పాటు చేసి వాటికి తగినంత సిబ్బందిని నియమించి, ఏ రోజు సీజింగ్ వివరాలు ఆరోజు సమాచారం ఇస్తామన్నారు. యుపిఐ లావాదేవీలు, బ్యాంక్ లావాదేవిలు పర్యవేక్షణ చేస్తామన్నారు. సమస్యాత్మక రహదారులపై టిమ్లను ఏర్పాటు చేస్తామని, బాద్యతాయుతంగా నిబద్ధతతో విధులు చేపట్టి సహకరిస్తామని అన్నారు.సమావేశంలో ఎన్టిఆర్ జిల్లా డిసిపి అజిత మాట్లాడుతూ, జిల్లాలో 12 ఇంటిగ్రేటెడ్ చెక్పోస్టులు ఏర్పాటు చేసామన్నారు. తెలంగాణాతో ఉన్న 239 కి.మి సరిహద్దులో 9 చెక్పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. 8 వందలకు పైగా వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. అంతర్ జిల్లాల అధికారులతో 20 కి పైగా సమావేశాలు నిర్వహించి అక్రమ మధ్యం అదుపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్కు రెండు రోజుల ముందు నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ఏలూరు జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ, తెలంగాణతో ఏలూరు జిల్లాకు 11 సరిహద్దు గ్రామాలు ఉన్నాయన్నారు. 7 చెక్పోస్టులు పెట్టి 24 గంటల నిఘా చేపట్టామన్నారు. మద్యం, అనుమానిత నగదు లావాదేవిలపై నిఘా పెడతామన్నారు. ఏరోజుకు ఆరోజు నివేదికలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డి. మదుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అడిషనల్ డిసిపి ప్రసాదరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఎన్టిఆర్, ఏలూరు జిల్లాల రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, బ్యాంకింగ్, కోఆపరేటివ్, అధికారులు పాల్గొన్నారు.




## పాలేరు ఇండిపెండెంట్ అభ్యర్థిగా శోభన్ బాబు..

**కూసుమంచి, నవంబర్ 6 ( మనం న్యూస్ )** :పాలేరు నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి పోటీలో నిలవనున్నట్లు హాలవత్ శోభన్ బాబు తెలిపారు . సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడారు.. కొన్ని ఏళ్ళ నుండి గిరిజనులకు అన్యాయం జరిగిందని ,గ్రామాల్లో కనీసం సౌకర్యాలు అందుబాటులో లేవని అయన అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో కనీసం జూనియర్ కాలేజి ,డిగ్రీ కళాశాల లేవని ..బస్టాండ్ సెంటర్ లేక మహిళలు ,విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం దొరకాలంటే స్థానిక గిరిజన బిడ్డనైన నన్ను గెలిపించాలని కోరారు. అలాగే మెజారిటీ ఓట్లు ఎస్సి, ఎస్టి , మైనారిటీలు ఉన్న సరైన ప్రాతినిధ్యం లేదని అన్నారు. ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఎస్సి, ఎస్టీ,మైనారిటీ లు తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హాలవత్ సుమన్ ,శంకర్ ,వీరన్న , సీతారాములు , ఉపేందర్ ఉన్నారు.



## జనసేనలోకి లక్కినేని సురేందరరావు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 6 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు లక్కినేని సురేందర్ రావు జనసేన పార్టీలో చేరారు. సోమవారం హైదరాబాద్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దశాబ్దాల చరిత్రగల రాజకీయాలలో సురేందర్ రావు ఓ వెలుగు వెలిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన జలగం ప్రసాదరావుకు ప్రధాన అనుచరుడిగా పనిచేసారు. ఈ మధ్యకాలం వరకు కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసారు. ఇటీవల చంద్రుగొండ ప్రాంతంలో గిరిజనులపై అటవీ అధికారులు దాడులు చేసిన సమయంలో వారికి న్యాయం చేయడం కోసం విషయాన్ని సమాజం దృష్టికి తెచ్చేందుకు శ్రమించారు. జనసేన పార్టీలో చేరిక సమయంలో ఆయన వెంట ఆయన తనయుడు, యువ నాయకుడు లక్కినేని సాయి ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడంలో సంపూర్ణ కృషి చేస్తామని తెలిపారు.



## యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్



**తిరుమలాయపాలెం, నవంబర్ 6 (మనం న్యూస్):** ఈ నెల 8 న పాలేరు నియోజకవర్గస్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం ఉదయం11 గంటలకు కూసుమంచి బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుందని కావున యాదవ కురుమ లు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సోమవారం నియోజకవర్గం యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన యాదవ,కురుమలు,ప్రముఖులు బాధ్యులు పాల్గొన్న సమావేశం తిరుమలాయపాలెం యాదవ మండల అధ్యక్షులు జాల కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ తీసుకువచ్చి కులవృత్తులను ప్రోత్సహిస్తామని మాయ మాటలు చెప్పి, గొర్రెల పంపిణీ పథకం కొరకు డీడీలు కట్టించుకుని మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేయక తప్పదని, ఈ రాష్ట్రంలో 18 శాతం ఉన్న కురుమ యాదవులను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగకుండా గొర్రెలు కాచుకునే వృత్తికే పరిమితి చేసి మన ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్న కెసిఆర్ ను ఓడించడమే లక్ష్యంగా ఈ సమ్మేళనంనిర్వహించబడుతుందని, దీన్ని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు దొడ్డ గురవయ్య మేకల సైదులు దుబ్బాకుల పిచ్చయ్య వల్లపు నగేష్ దొడ్డి సాంబయ్య దూదిమెట్ల వెంకట్ ఊదర మహేష్ సోమనబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందాల ప్రచారంలో వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి ప్రత్యేక ఆకర్షణ



**కూసుమంచి, నవంబర్ 6(మనం న్యూస్) :** కూసుమంచి మండలంలో కందాల ఉపేందర్రెడ్డి గెలుపు కోసం జరుగుతున్న ప్రచారంలో వైరా మాజీ శాసనసభ్యురాలు చంద్రావతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కూసుమంచి మండలంలో తండాలు ఎక్కువగా ఉండటం వల్ల తండాలో కూసుమంచి మండలంలో తండాలు ఎక్కువగా ఉండటం వల్ల తండాల్లో ప్రత్యేకంగా ప్రచారం చేసి ఓటర్లను ఆకర్షించి కందాల గెలుపు కోసం కృషి చేసినారు ,కచ్చితంగా కందాలకు ఓటు వేసి గెలిపిస్తామని తండాల వాసులు కూడా హామీ ఇవ్వడం జరిగింది.

## సత్తుపల్లి సిపిఐ ( ఎమ్ ఎల్ ) ప్రజా పంథా అభ్యర్థి బీరెల్లి లాజరు



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 6 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి సిపిఐ ( ఎమ్ ఎల్ ) ప్రజా పంథా అభ్యర్థి బీరెల్లి లాజరు ఖరారయ్యారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి లింగగూడెం గ్రామంలో పేద రైతు కుటుంబంలో జన్మించిన లాజర్ పదో తరగతి వరకు పెనుబల్లిలోని సంక్షేమ హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసించాడు. ఇంటర్ కల్లూరు లోని ప్రభుత్వ కళాశాలలో చదివాడు. కళాశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడు పి డి ఎస్ యు సంస్థలో చురుగ్గా పాల్గొన్న లాజారు 2000 సంవత్సరం తర్వాత విప్లవ పార్టీ అయిన సిపిఐ ( ఎమ్ ఎల్ ) ప్రజా పంథాలో సభ్యుడిగా చేరారు. పెనుబల్లి మండలం చౌడవరం, లింగగూడెం గ్రామాల్లో ప్రారంభమైన పోడు పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. ప్రస్తుతం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగానూ,పార్టీ జిల్లా కమిటీ సభ్యుడుగానూ ఉంటూ ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు.

## ప్రణాళికే ప్రగతికి సోపానం: ఏఎస్పీ



**భద్రాచలం, నవంబర్ 6 (మనం న్యూస్) :** ప్రణాళికే ప్రగతికి సోపానం అని భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్ అన్నారు. స్థానిక వీరభద్ర ఫంక్షన్ హాలులో ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి ప్రెసిడెంట్, డైరక్టర్ ఇంటూరి భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన మినీ ఇంపాక్ట్ కార్యక్రమానికి ఏఎస్పీ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, క్రమశిక్షణతో కష్టపడి, ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. తెలుసుకోవడం, చదవడం, రాయడం, ఇతరులతో చదువుకున్న విషయాలను చర్చించడం ఇది నిరంతరం చేస్తూ ఉంటే జీవితకాలం గుర్తుంటాయన్నారు. ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్, స్పీకర్ శ్రీనివాస్ సోన్, శ్యామ్రాథ్,నరేంద్ర, నళిని, రాముకమల్,మారోజు రమేష్, అంజయ్య, సునీల్కుమార్ గాజుల, పెనుమాండ్ల శ్రీనివాస్లు విద్యార్థినీ, విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, లక్ష్యసాధన, సమయపాలన, పబ్లిక్ స్పీకింగ్, మానసిక ఒత్తిడిని జయించడం ఎలా..? అనే అంశాలపై చక్కటి ఉదాహరణలతో వివరించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కూడా తెలిపారు.

## బిజెపి అభ్యర్థి నామినేషన్ కు తరలిరండి

### నామినేషన్ ఆహ్వాన పత్రాలను పంచిన.. క్రాంతి కుమార్



**చర్ల, నవంబర్ 6: (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థి కుంజా ధర్మా ఈ నెల 8వ తేదీన నామినేషన్ వేస్తున్న సందర్భంగా. చర్ల మండలం లోని గన్నవరం, గన్నవరం కాలనీ, ఉప్పరి గూడెం, కొయ్యూరు, సుబ్బంపేట గ్రామాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుంజా ధర్మా నామినేషన్ ఆహ్వాన కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భం గా కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బిజెపి ని గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. కార్యక్రమం లో భారతీయ భారతీయ జనతా పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,సీనియర్ నాయకులు యడవల్లి శేషగిరి రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆలెంసమ్మయ్య, కార్యదర్శి చిడెం జగన్ మోహన రావు,సోయం సమ్మయ్య, తాటి నాగరాజు, కాక శ్రీను బాబు, హరి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ఆళ్లపల్లి నవంబర్ 6 (మనం న్యూస్) :** మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకన్న, రణం శేఖర్, వార్డు నెంబర్ వగలబోయిన సతీష్ లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామనర్సయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సదానంద చారి, మాజీ ఎంపీపీ పడిగాసమ్మయ్య, చిరు నోముల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల యువజన నాయకులు సుతార్ కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నులకతాటీ శ్రీను, మండల కిసాన్ సెల్ మోకాళ్ళ శేఖర్, సీనియర్ నాయకులు వాసం శ్రీకాంత్, ఇర్పా నాగేష్, బుచ్చి రాములు, సాంబయ్య, నాగేశ్వరరావు, మహమ్మద్ ఆతార్, బుర్ర వెంకన్న, పాయిం సూరయ్య, పాయం సత్యనారాయణ, తెల్లం జానీ, భాస్కర్, పాయిం చందు, కేకర్ల సునీత, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న తనిఖీలు

■ ఎన్నికల తనిఖీలలో పట్టుబడిన 109 కేసుల్లో 2 కోట్ల 15 లక్షల 62 వేల 860 రూపాయలు

### జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనంప్రతినిధి):** తనిఖీలలో పట్టుబడిన 109 కేసులకు సంబంధించి రెండు కోట్ల 45 లక్షల 76 వేల రూపాయల్లో 2 కోట్ల 15 లక్షల 62 వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో భాగంగా ఇప్పటివరకు 2 కోట్ల 45 లక్షల 76 వేల రూపాయలు నగదు పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుకున్న నగదుకు సంబంధించి సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి 2 కోట్ల 15 లక్షల 62 వేల నగదును విడుదల చేసినట్లు తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తు తగు చర్యలు తీసుకుంటున్నామని పట్టుకున్న సమయంలో ఇచ్చిన రసీదు, తగిన ఆధారాలతో ఐడిఓసి కార్యాలయంలోని గ్రీవెన్స్ కమిటికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

**ఎన్నికల్లో అక్రమాలపై సీ-విజిల్ యాప్ ద్వారా**

ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు, డబ్బులు ఆశ చూపడం, మద్యం సరఫరా చేయడం, నేరపూరిత చర్యలకు పాల్పడినా, ఎన్నికల ప్రవర్తన నియమావళికి

విరుద్ధంగా ప్రచారం చేసినా ఫొటోలు, వీడియోలు తీసి ఈ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చునని చెప్పారు. సి విజిల్, 1050 ఇఅంట్రోల్ రూములకు వచ్చిన ఫిర్యాదులను జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూం సిబ్బంది ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తారని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోకపోతే అధికారులు బాధ్యులవుతారని ఆమె పేర్కొన్నారు. ఓటుహక్కు వినియోగంపై

కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుతో పాటు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. మున్సిపాలిటీల్లోని ప్రధాన కూడల్లులో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగాలని, పోలింగ్ తక్కువ జరిగిన పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగంపై కళాజాత కార్యక్రమాలు ద్వారా విస్తృత ప్రచారం చేయాలని డిపిఆర్వో ను ఆదేశించారు. షాపింగ్ మాల్స్ వద్ద సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేపించాలని స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు.

### ప్రజా వ్యతిరేక శక్తులను ఓడించండి

# విప్లవపార్టీ అభ్యర్థులను గెలిపించండి

● నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలు



**ఇల్లందు నవంబర్ 06 (మనం న్యూస్) :** ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎన్నికల జనరల్ బాడీ సమావేశం సోమవారం ఇల్లందు పట్టణ పరిధిలోని చెరువు కట్ట పరిసర ప్రాంతమైన మామిడి తోటలో కామ్రేడ్ ఆవునూరి మధు,జడ సీతారామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య కామ్రేడ్ గాదే ఝాన్సీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్యలు పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు వ్యతిరేకంగా విధానాలను కొనసాగిస్తున్న పాలక పార్టీలను ఓడించాలని భూమి భుక్తి విముక్తి కోసం పోరాట నిర్వహిస్తున్న విప్లవ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలని వారు కోరారు. పదేళ్లుగా అనేక వాగ్దానాలను కురిపించి అమలు చేయకుండా ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఈరోజు కొత్త మాటలతో కొత్త మేనిఫెస్టో ప్రజల ముందుకు వచ్చి వాగ్దానాలు చేస్తున్నారని ఇవి ఎవరు నమ్మొద్దని వారు అన్నారు. దేశంలో హిందూ మతోన్మాదం బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని దానిలో భాగంగానే ముస్లిం క్రిస్టియన్లు ఆదివాసీలు మహిళలపై అనేక దాడులు చేస్తున్నారని వారు అన్నారు. ఈరోజు దేశంలో నూతన వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతుల్ని అనేక ఇబ్బందులకు గురి చేశారని రైతులు ఇబ్బందులను ఎదుర్కొని సంవత్సరం నరకాల ఢిల్లీలో పోరాటం నిర్వహించారని, ఆ పోరాట ఫలితంగానే నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను రద్దు చేసిందని ఇది ఒక చారిత్రాత్మక పోరాటం అని వారు కొనియాడారు. మణిపూర్ లో కుకీ లైనా ఆదివాసి ప్రజలపై విచ్చలవిడిగా దాడి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిజాం రాజును తలపించే పరిపాలన చేస్తుందని కనీసం ప్రజా సమస్యలను పరిష్కరించే దశలో కేసీఆర్ ప్రభుత్వం లేదని వారన్నారు తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అని ప్రగల్భాల్ పలికిన కేసీఆర్ ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని వారు అన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఇక్కడే కూర్చుని పట్టాలి ఇస్తానని చెప్పి ఈరోజుకి ఒక్క రైతుకు కూడా పట్టా ఇయ్యలేదని వారు అన్నారు.



రైతులకి పట్టాలి ఇవ్వకపోగా పైనుండి ఫారెస్ట్ అధికారులతో హరితహారం ఫెంచిల పేరుతో సాగు చేసుకుంటున్న భూములను మొత్తం సర్వనాశనం చేసి విధ్వంసాన్ని సృష్టించి అక్రమ కేసులు నిర్బంధాలను విధించి పరిస్థితి కేసీఆర్ కు ఉందని,ఇలాంటి తరుణంలోనే తోడు భూములకు రక్షణగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థుల్ని బరిలోకి దింపింది. నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసి గిరిజనుల భూములను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్నాయని ఇలాంటి పాలక బూర్జో పార్టీలను ఓడించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాల చేస్తూ ప్రాణ త్యాగం చేసిన విప్లవ పార్టీలను గెలిపించాలని వారన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ నామినేషన్ వేయడం జరిగింది. కావున మోకాల కృష్ణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ,న్యూడెమోక్రసీ రాష్ట్ర,జిల్లా నాయకులు బండారు ఐలయ్య,రాజేంద్రప్రసాద్,తుపాకుల నాగేశ్వరరావు,యాకన్న, నందగిరి వెంకటేశ్వర్లు,జి సక్రు,ఉమర్,గౌని నాగేశ్వరరావు,జడ సత్యనారాయణ,ఎల్ విశ్వనాథం, రాసుద్దీన్,యదలపల్లి సత్యం, నరసింహ,మదర్, వాంకుడోత్ సరోజిని,వీరమల్ల ఉమా,ప్రజా ప్రతినిధులు సంతు,శ్రీను,పాపాక్క, తదితరులు పాల్గొన్నారు.



# కరకట్ట హామీ నెరవేరేనా....!

- ప్రజా ప్రతినిధులకు మండల ఓటర్లు ప్రశ్నల వర్షం
- ఆర్ ..ఆర్ ప్యాకేజి ఏ ప్రభుత్వం చెల్లిస్తుంది...?
- బిఆర్ఎస్ పథకాలు అందరికీ వర్తించాయా...!

**బూర్గంపహాడ్ నవంబర్ 6 (మనం న్యూస్)** : బూర్గంపహాడ్ మండలంలోని ప్రజలు అధికార పార్టీకి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికే 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కూడా మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. బూర్గంపహాడ్ మండలం గోదావరి బెల్ట్ పోలవరం బ్యాక్ వాటర్ వలన అనేక గ్రామాలు నీటి మునుగుతున్నాయి. బాధితులు అందరికీ ఎత్తైన ప్రాంతంలో పక్కా ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామన్నారు. ఇంతవరకు ఇవ్వలేదు. ఇన్ని సంవత్సరాల్లో అమలు చేయని పథకాన్ని ఇప్పుడు అమలు చేస్తారా...? ఆర్%ఇ%ఆర్ ప్యాకేజింగ్ కోసం మండల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు . పోలవరం ప్రాజెక్టు వలన ముంపుకు గురవుతున్న బూర్గంపహాడ్ మండలంలోని గ్రామాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేదా తెలంగాణ ప్రభుత్వం ఏ ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఇంతవరకు స్పష్టంగా తెలియలేదు . మండల కేంద్రంలో గోదావరి వచ్చి ఎన్నో ఇళ్లు కూలిపోయాయి .

హామీలు తప్పు చేసింది ఏమీ లేదు

**ఇది నిజం కాదా....?**

మండల బిఆర్ఎస్ పార్టీ పథకాలు నిజంగా అరులకు వర్తించాయా అంటే అనుమానమే . పార్టీ జెండా మోసిన వారికి ప్రజలకు కాకుండా దండ చేసిన వారికే వచ్చాయి అని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ వలన మండల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని బూర్గంపహాడ్ మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భద్రాచలాన్ని అభివృద్ధి చేసింది: సిపిఎం

ప్రజా సమస్యలను ప్రస్తావించలేని బూర్జువ పార్టీలు




**భద్రాచలం, నవంబర్ 6( మనం న్యూస్)** భద్రాచలం డివిజన్ అభివృద్ధి చెందిందంటే అది ఒక సిపిఎం పార్టీ ద్వారానే అని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు భద్రాచలం పట్టణం తో పాటు డివిజన్ వ్యాప్తంగా అభివృద్ధి జరిగిందంటే గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు కుంజ బుజ్జి సున్నం రాజయ్య ద్వారా జరిగిందని, అంతే తప్ప ఇంతవరకు ఇతర పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు వలన అభివృద్ధి జరగలేదని వారు తెలిపారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులు, గిరిజన గ్రామాల అభివృద్ధి, పోలవరం వలన జరిగే అనర్ధాలను చట్ట సభలో మాట్లాడాలంటే అది ఒక సిపిఎం పార్టీ అభ్యర్థులకు మాత్రమే మాట్లాడగలరు ఇతర పార్టీలు తమ స్వార్థాల కోసం ప్రజా సమస్యలను చట్టసభలో ప్రస్తావించాలని అన్నారు. కారం పుల్లయ్య యువకుడు ఎన్నో ప్రజా పోరాటాలు ప్రజా సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేసిన అనుభవం ఉందని బండారు రవికుమార్ తెలిపారు. కారం పుల్లయ్యను చట్టసభలకు పంపిస్తే ప్రజా సమస్యలు తీర్చడంతో పాటు భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తారని ఆయన తెలిపారు ఈ సమావేశంలో డివిజన్ కన్వీనర్ మర్చ వెంకటేశ్వర్లు ,గడ్డం స్వామి, ఎంబి నర్సారెడ్డి, బండారు శరత్ బాబు, వైవి రామారావు,వెంకటరెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు

## బాణోతు విజయాబాయికి పితృవియోగం



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనం న్యూస్):** వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, గత ఎన్నికలలో మహాకూటమి తరఫున పోటీ చేసిన బాణోతు విజయాబాయి తండ్రి, తెలంగాణ గిరిజన సంఘం, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు గుగులోత్ ధర్మానాయక్ సోమవారం అకాల మరణం పొందారు. కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో మృతదేహాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీలో, గిరిజన సంఘంలో కీలక పదవుల్లో ఉన్నప్పుడు ఆయన సమాజానికి అందించిన సేవలను గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## వేదమృతం ఆయుర్వేదం ప్రొడక్ట్ వారి ఆధ్వర్యంలో రవి పటేల్ కు ఘనంగా సన్మానం



**బూర్గంపహాడ్ నవంబర్ 6 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక కోయగూడెం గ్రామంలో వేదమృతం ఆయుర్వేదం ప్రొడక్ట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమం జరిగింది ఈ సన్మానానికి ముఖ్య అతిథిగా వచ్చిన పెద్దలు శ్రీ కొండల రావు కోడె బోయిన రవి పటేల్ ను సన్మానించిన కొండలరావు అనంతరం ఆయన మాట్లాడుతూ వేదామృతం ఆయుర్వేద ప్రొడక్ట్ మోకాలు నొప్పులు నుండి బ్రెయిన్ క్యాన్సర్ వరకు ఈ ప్రొడక్ట్ ను వాడుతున్నారు మంచి ఫలితాలు కూడా వస్తున్నాయి హాస్పటల్లో తగ్గని వ్యాధులు మా ప్రొడక్టు వాడిన వారందరికీ తగ్గుతున్నాయి ఆయన అన్నారు అదేవిధంగా రవి పటేల్ మాట్లాడుతూ మా వద్ద వేద అమృతం ఆయుర్వేదం ప్రొడక్ట్ మావద్ద లభించును మా దగ్గర లభించే సమస్యలు ఇవే మధుమేహం కీళ్ల నొప్పులు నరాల బలహీనత షుగర్ కు బీపీకి పక్షవాతానికి రక్తపోటు రూమ్మటిజం నిద్రలేని సమస్యలు సంతాన లేనివారికి బోలు ఎముకలు వ్యాధి గుండె జబ్బులు క్యాన్సర్ పొట్టలో పుండు సెక్స్ సమస్యలు ఆందోళన అజీర్ణం కాలేయ రుగ్మతలు అలర్జీ అస్తమా ఒత్తిడి కాల్షియం ప్రొటెక్టివ్ యాంటీ డయాబెటిక్ అంగస్తంభన మొదలగు వ్యాధులకు వేదామృతం ఆయుర్వేదం ప్రొడక్ట్ లభించును మా అడ్రస్ ఇర వెండి రోడ్డు సారపాక కోయగూడెం గ్రామం కోడె బోయిన రవి పటేల్ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుంజ సీతారాములు శ్రీరాములు నరసింహారావు ధర్మయ్య వినయ్ రాము కృష్ణ

## సిపిఎం సీనియర్ నాయకుడు గుగులోతు ధర్మ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనం న్యూస్)** : అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం



జిల్లా సీనియర్ నాయకుడు గుగులోతు ధర్మా పార్థివ దేహాన్ని సందర్శించిన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఘన నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఎమ్మెల్యే వనమా వెంట చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసుల వెంకట్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, టీబీజీకేస్ నాయకులు ఎండి రజాక్, సత్యనారాయణ (సంపు), పెయింటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, నవంబర్ 6 (మనం న్యూస్):** భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

కొత్తగూడెం మున్సపల్చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనం న్యూస్) :** కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూచనలతో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు కొత్తగూడెం టౌన్ నుండి దాదాపుగా 30 వేలకు పైగా భారీగా ప్రజలు తరలివచ్చారని, ఈ సందర్భంగా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం స్టేడియంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ప్రకాశం స్టేడియం లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ముఖ్యమంత్రికి మెమొండరం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్లు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ నుండి 36 వార్డుల నుండి భారీ ఎత్తున విచ్చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు,బిఆర్.ఎస్ నాయకులకు, కార్యకర్తలకు వార్డులలో ప్రజలకు పోలీస్ సిబ్బందికి అధికారులకు అనధికారులకు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు, హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసారు.








# ఒక్క రూపాయి ఇచ్చి.. మీ మద్దతు తెలపండి

- ఐదేళ్లపాటు ఒక్క రూపాయి తీసుకోకుండా సేవకుడిగా పని చేస్తా
- ఎఎఎస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి జర్నలిస్ట్ ఇమంది ఉదయ్ కుమార్
- నినాదానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఓటర్లు
- వినూత్న రీతిలో ఓటు అభ్యర్థించిన అభ్యర్థి ఉదయ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనంప్రతినిధి):** ఓటరు దేవుళ్ళారా.. మీ మనిషిగా మీ ముందుకు వస్తున్నా, కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త మార్పు తెచ్చేందుకు చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ ఒక రూపాయి ఇచ్చి మీ ఓటు మద్దతు తెలపండి. ఐదేళ్లపాటు ఒక్క రూపాయి తీసుకోకుండా సేవకుడిగా పని చేస్తా అంటూ ఆజాద్ అధికార సేన పార్టీ బలపరుస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని చిన్న బజార్ పెద్ద బజారులలో సోమవారం వినూత్న రీతిలో తన ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఓటర్లను ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి ఓటు పొందిన పెద్దలు కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో ముఖం చాటేసారని స్వార్థపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి నిస్వార్థంగా సేవ చేసే సేవకుడిగా చేతులు జోడించి అభ్యర్థిస్తున్నానని, మీ అమూల్యమైన ఓటు ఒక్క రూపాయి ఇచ్చి మద్దతు తెలిపి తనను గెలిపించాలని కోరారు. మీరు ఇచ్చే ప్రతి రూపాయికి జవాబుదారీగా ఉంటానని స్వతంత్ర అభ్యర్థిగా అధిక మెజార్టీతో గెలిపించి తనను అసెంబ్లీ మెట్లు ఎక్కించాలని అభ్యర్థించారు. కొత్తగూడెం నియోజక వర్గాన్ని ఎంతోమంది నేతలు పాలించడం మనం చూశాం అభివృద్ధిలో అనేక ప్రాంతాలు ఆమడ దూరంలో ఉన్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా అనేక సమస్యలు నేటికీ వెక్కిరిస్తున్నాయి. ఈ దుస్థితి నుంచి ప్రజలను కాపాడాలంటే సరికొత్త మార్పు తేవాలంటే ఓటర్ దేవుడు ఇచ్చే ఓటు తీర్పుతో మన భవిష్యత్తును మార్చుకుందాం సరికొత్త మార్పును తెచ్చుకుందాం అంటూ ఇమంది ఉదయ్ కుమార్ అన్ని వర్గాల ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కొత్తవారికి అవకాశం కల్పించాలని ప్రజల ఆలోచిస్తున్నారని ఉదయన్నకే మా సంపూర్ణ మద్దతుతెలుపుతూ ఓటర్ దేవుళ్ళు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో ఉదయ్ కుమార్ వెంట ఆయన సతీమణి కృష్ణవేణి, ఇమంది గణేష్, సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ, చెంగపొంగు సైదులు, దశరథ్ రజువ, కమల్ ,రాకేష్ బిర్రు నరసింహారావు, ఆజాద్ అధికార సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లూరి అనూష గరిమెళ్ళ పాడు గిరిజనం తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పట్టని వారికి ఓట్లు ఎందుకు?

### బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనం న్యూస్ ):** నోటిఫైడ్ ఏరియా నుంచి మున్సిపాలిటీగా మారినప్పటికీ పట్టణంలో సమస్యలు మాత్రం ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. మన కొత్తగూడెం- మన కామేష్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీలోని 18, 19, 20 వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా వెల్డింగ్ షాప్ లో బిల్డింగ్ చేస్తూ, తాపీ పని చేస్తూ వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ, కొత్తగూడెం రోజు రోజుకి అద్వాన్నంగా తయారవుతుందని ఇక్కడ నుండి ఏ నాయకుడు గెలిచిన అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ది లేకపోవడం వల్లే పరిస్థితి ఇలా తయారైందని విమర్శించారు.మున్సిపల్ వార్డుల్లో, మారుమూల గ్రామాల్లో ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయి తప్ప వాటికి పరిష్కారాలు మాత్రం దొరకడం లేదని అన్నారు.అందుకే మన ఓట్లు మనమే వేసుకొని మన అభివృద్ధిని మనమే చేసుకుందామని అన్నారు.వేల కోట్ల నిధులను అభివృద్ధి కోసం తీసుకొని వచ్చామని చెప్తూ ప్రజలను మోసం చేస్తున్నారు తప్ప అభివృద్ధి మాత్రం చేయడం లేదని,10 సంవత్సరాల బీఅర్ యస్ పాలనలో నియజకవర్గంలో పెద్దయెత్తున అవినీతి జరిగందనిఆరోపించారు.అలాంటి వారిని,అలాంటి పార్టీని ఇకమీదట దగ్గరకు రానియ్యవద్దని అన్నారు.ప్రజాక్షేత్రంలో



ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు విజ్ఞప్తి చేశారు.ప్రజాసేవ చేసేందుకు తాను అనుక్షణం సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.ప్రజల దీవెనలు ఉన్నంతకాలం ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకు సాగుతామని వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.రానున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి బీఎస్పి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి,అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కేతిని కుమారి,కోలా మల్లికా,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో దాఖలైన నామినేషన్స్

### నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఐ అభ్యర్థి చీమల వెంకటేశ్వర్లు



**ఇల్లందు నవంబర్ 06 (మనం న్యూస్)** ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం దాఖలైన ... నామినేషన్, కాంగ్రెస్ ఐ పార్టీ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన చీమల వెంకటేశ్వర్లు. తండ్రి , పొట్టయ్య (నివాసి) గ్రామం. సుదిమల్ల. ఇల్లందు మండలం నియోజకవర్గం. ఈ సందర్భంగా చీమల వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు కరెంట్ ఆఫీస్ నుండి జీకే సెంటర్ గవర్నమెంట్ హాస్పిటల్ జగదాంబ సెంటర్ పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ గోవింద్ సెంటర్ల మీదుగా ఎలక్షన్ అధికారులు భారీ కేట్లు ఏర్పాటు చేసిన గోవిందు సెంటర్ వరకు 2000 మంది అనుషరులతో ర్యాలీ నిర్వహించి పార్టీ బీఫామ్ ఆశిస్తూ ముందస్తుగా బి ఫామ్ నాకే అధిష్టానం ప్రకటిస్తుందన్న ప్రగాఢ విశ్వాసంతో నామినేషన్ దాఖలు చేశానని హర్షం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తామని కేటాయించలేదని చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ ఇల్లందు నియోజకవర్గంలో ఎంతోమంది పార్టీని వీడిన పార్టీని బలోపేతం చేస్తూ నియోజకవర్గస్థాయిలో పార్టీ క్యాడర్ను కాపాడుతూ పార్టీ కట్టుబాట్లకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలు కట్టుబడి ఉంటూ పాటుబడిన నాకు కాంగ్రెస్ పార్టీ ఈ సంవత్సరం జరిగే ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను బలపరచాలని టికెట్ కేటాయించాలని చీమల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# గుగులోతు ధర్మా మృతికి బంజారా నాయకుల సంతాపం



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనం న్యూస్):** అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు గిరిజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు జూలూరుపాడు మాజీ జెడ్పిటిసి సభ్యులు గుగులోత్ ధర్మా పార్థివ దేహాన్ని సందర్శించిన బంజారా సర్పంచ్లు, నాయకులు గుగులోత్ రాందాస్ నాయక్ , లావుడ్యా సత్యనారాయణ ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసారు. ధర్మా అంతిమయాత్రలో భాగంగా ఆయన పాడె మోసి అయనకు అశ్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కాసుల వెంకట్ టీబీజీకేస్ నాయకులు ఎండి రజాక్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ (సంపు)పెయింటర్ రాజేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ గూగులోతు నెహ్రు కోపరేటివ్ డైరెక్టర్ చందర్ నాయక్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చంద్రగిరి కొండలు గూగులోతు భాస్కర్ గూగులోతు లక్ష్మ, భూక్య లక్ష్మ, గూగులోతు పెద్ద బావు సింగ్, లావుడ్యా మునిలాల్, చిలక వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం కాంగ్రెస్ సీటు

# బీసీ నేత ఎడవల్లి కృష్ణకి కేటాయించాలి

## బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గం సీట్ కాంగ్రెస్ కి బీసీ నేత ఎడవల్లి కృష్ణ కి కేటాయించాలని బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య డిమాండ్ చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక రైటర్ బస్తిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకులు సమావేశంలో నియోజకవర్గ పట్టణ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గ టికెట్ కాంగ్రెస్ పార్టీకి కేటాయించాలి, బీసీ సామాజికవర్గానికి చెందిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచు కోట కాంగ్రెస్ పార్టీకి కాదని పొత్తులో భాగంగా సిపిఐకి ఇస్తే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతుందని, ఒక వంతు సిపిఐ కి బలం ఉంటే మూడు వంతుల బలం ఉన్న కాంగ్రెస్ పార్టీని కాదని ఇవ్వడం సరికాదని, పార్టీ కోసం నిరంతం శ్రమించిన నాయకుడు ఎడవల్లి కృష్ణ బీసీ బిడ్డ,ప్రతి కార్యకర్తకు నిత్యం అందుబాటులో ఉండి వారి కష్టాల్లో పలుపంచుకుంటు,ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి కేవలం ఎడవల్లి,కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసిందని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు నాయ్యం చేయాలని కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల, అభిమానుల మనోధైర్యం కూలిపోకుండా కాంగ్రెస్ పార్టీకి ఇచ్చి నాయ్యం చేయాలని, బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్ కి ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రంలో అదే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ తీవ్రంగా నష్టపోతుంది ఇట్టి విషయం పరిగణనలోకి తీసుకోవాలని, ఏఐసిసి, టిపిసిసి పునరాలోచన చేయాలని, నిత్యం పార్టీ కోసం శ్రేమించిన వ్యక్తిని గుర్తించాలని నియోజకవర్గంలో అలుపెరగకుండా నలుబై అయిదు వేల సభ్యత్వాలు చేసి పిసిసి కి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కట్టిన మొదటి వ్యక్తి ఎడవల్లి అని ఈ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం ఓట్లు అరవై అయిదు శాతం ఉన్నాయి కావున బీసీ నేత ఎడవల్లి కి టికెట్ ఇస్తే నల్లేరుమిద నడకలా సునాయాసంగా అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని, అధిష్టానం ఇచ్చిన మాట ప్రకారం బీసీ సిట్ ఇవ్వాలని పొత్తులో భాగంగా సిపిఐ కి ఇస్తే ఓటమి తప్ప వేరే ఏమీ ఉండదని, ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు అయోమయ పరిస్తిలలో ఉన్నారు కావున ఎట్టి పరిస్థితుల్లోనూ కొత్తగూడెం నియోజకవర్గం సిట్ కాంగ్రెస్ కి కేటాయించాలని నియోజకవర్గం పట్టణ, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమములో: కొత్తగూడెం నియోజకవర్గం బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య, ,పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, సుజతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి రాజశేఖర్, కొత్తగూడెం బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, లక్ష్మీదేవిపల్లీ యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పాల్వంచ మండల బీసీ సెల్ అధ్యక్షులు చారి, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లీ రాజు, పాల్వంచ మైనార్టీ పట్టణ అధ్యక్షులు చంద్ పాషా, లక్ష్మీదేవిపల్లి మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు పక్రొద్దిన్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఖాదర్, కొత్తగూడెం నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు అరకల కర్ణకర్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ సినియర్ నాయకులు లోగానీ మురళి, కాంగ్రెస్ నాయకులు కలిపాక సత్యనారాయణ, గంటి రాంచెందర్, సారంగా ఫణి,బత్తుల వెంకటేశ్వరరావు,మొద్దు శీను,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి చేరికలు

## గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన. రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా



**మణుగూరు నవంబర్ 6 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పూల మార్కెట్ ఏరియా నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కెసిఆర్ బీమా పథకం ప్రతి ఇంటికి ధీమాగా మారబోతున్నదన ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు మహిళలకు నెలనెల 3 వేలు ఇవ్వడంతో పాటు అన్నపూర్ణ పథకం కిందట రేషన్ షాపు ద్వారా సన్నబియ్యం మహిళా సంఘాలకు మరింత బలోపేతం చేయడం సౌభాగ్య లక్ష్మీ పథకం మహిళలకు ఎంతో మేలు చేస్తుందన్నారు , ఆసరా పింఛన్లు రానున్న ఐదేళ్లలో 5 వేలు దివ్యాంగుల పెన్షన్లు 6వేలకు పెంపు వ్యవసాయానికి రైతు బంధు పదహారువేలు పెంపు మహిళలకు గ్యాస్ సిలిండర్ 400కు ఆరోగ్యశ్రీ 15 లక్షలు పెంపు ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు అగ్రవర్ణ పేదలకు రాష్ట్రంలో 119 రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి పథకాలు అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు,పినపాక నియోజకవర్గం ఎన్నికలలో మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు సీఎం కేసీఆర్ గ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సాధించింద అన్నారు.



## స్కూల్ విద్యార్థులకు నోటుబుక్స్ బ్యాగ్స్ అందించిన.. ఆధార్ స్వచ్ఛంద సంస్థ..

**కరకగూడెం నవంబర్ 6 (మనం న్యూస్):** వలస ఆదివాసి గ్రామం అంగేరిగూడెం ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు ఏ. నాగార్జున్ (హైదరాబాద్ )వారి సహకారం తో ఆధార్ సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు, స్కూల్ బాగ్స్ -13. మాట్స్ -2, నోటుబుక్స్ -52. పెన్స్, పెన్సియల్స్, చాక్ మర్స్, ఏలెజర్స్ పిల్లలకు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆధార్ సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ మాట్లాడుతూ.. పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువు కోవాలని, చదువు ఎంతో విలువైనది పిల్లలకు మరియు తల్లీ, దండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ తిరుమలరావు, అంగన్వాడీ టీచర్ రవీంద్ర, ఆయా విజయలక్ష్మి,గ్రామ పెద్దలు మడకం. నందయ్య, తాటి జోగయ్య, శ్రీను, పిల్లల తల్లీ దండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 8న కూనంనేని నామినేషన్

– కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టు శ్రేణులు భారీగా తరలిరావాలి

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 6 (మనం న్యూస్ ):** కాంగ్రెస్, సిపిఎం పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ఈ నెల 8న కొత్తగూడెం నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేస్తారని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భావంలో అయన మాట్లాడుతూ పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం స్థానాన్ని సీపీఐ కేటాయించారు. నామినేషన్ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మార్కెట్ వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, బస్టాండు సెంటరులో స్ట్రీట్ కార్నర్ సమావేశం అనంతరం కూనంనేని నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకత్వం హాజరవుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ అయన కోరారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాఖలైన నామినేషన్లు



**ఇల్లందు నవంబర్ 06 (మనం న్యూస్) :** ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం దాఖలైన ..నామినేషన్ సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన మోకాళ్ళ కృష్ణ. తండ్రి కన్నయ్య .ఎల్లాపురం గ్రామ నివాసి మాణిక్యరం పంచాయితీ ఇల్లందు మండలం ఇల్లందు నియోజకవర్గం. ఈ సందర్భంగా మోకాళ్ళ కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని బీద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాల్పడతానని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడతానని రాజకీయ కుట్రలకు తావివ్వలని ఎంఎల్ పార్టీ అభ్యర్థిగా బిజెపి కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించి గ గత సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సత్తాను చాటుతానని పేర్కొన్నారు ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో రాజకీయ కుట్రాల వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని అభివృద్ధిని చేసి చూపెడతానని వారు హర్షం వ్యక్తం చేశారు.

# అవినీతిలో ఆకాశానికి ఎదిగిన బీఆర్ఎస్ ప్రభుత్వం

...తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొస్తాం
...ప్రజల సంపద దోపిడీ కాకుండా కాపలా కాస్తాం
...సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క



ఎర్రుపాలెం, నవంబర్6(మనం న్యూస్): అవినీతిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆకాశానికి ఎదిగిపోయిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రజల సంపదని దోపిడి చేసిన అత్యంత అవినీతి పరులు బిఆర్ఎస్ పాలకులని మండిపడ్డారు. ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, మూలుగుమాడు, సకినా వీడు, తక్కెళ్ళపాడు, మీనవోలు, ప్రేగళ్ల పాడు, ఎర్రుపాలెం, ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ, తెల్ల పాలెం గ్రామాల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజల సంపదను బిఆర్ఎస్ దోపిడీ చేసినందు వల్లే.. పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో గెలవాల్సింది దొరలు కాదని, గెలవాల్సింది ప్రజలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పీపుల్స్ గవర్నమెంట్ తీసుకువస్తుందన్నారు. దొరల ప్రభుత్వానికి చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. బిఆర్ఎస్ పాలకుల అవినీతి దోపిడి వల్లనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్ర సంపద ప్రజలందరికి పంచాలన్నదే రాహుల్ రాహుల్ గాంధీ ధ్యేయంగా పనిచేస్తున్నారని వివరించారు.ప్రజల సంపద ప్రజలకు చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అందరి ప్రభుత్వం గా ఉంటుందని, సంపద ను ప్రజలందరికీ పంచుతుందన్నారు. దళిత బంధు పథకం కంటే మెరుగ్గా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకం తీసుకువచ్చి దళితుల అభ్యున్నతికి పాటుపడుతుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు ఎక్కడివని కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాబడి, బడ్జెట్‌పై ఆర్థిక లెక్కలు తెలిసిన వ్యక్తిగా చెబుతున్నాను. ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి రాష్ట్రంలో పుష్కలంగా ఆర్థిక సంపద ఉందని, పాలకుల ఆర్థిక దోపిడిని అరికడితే చాలు... వాటిని అమలు చేయడం పెద్ద కష్టం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, దోపిడీకి తావులేదని, చిత్తశుద్ధితో 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. రైతులకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలే, సబ్సిడీ ఎరువులు ఇవ్వలే, మద్దతు ధర ఇవ్వలే, మహిళలకు పావుల వడ్డీ రుణాలు ఇవ్వలే, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే తొమ్మిది రకాల నిత్యవసర సరుకులకు మంగళం పాడిందని దుయ్యబట్టారు. అమ్మహస్తం పథకం అటక ఎక్కించి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెప్పాలని కోరారు .మహిళలు పెళ్లీడు వచ్చేనాటికి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన రెండు లక్షల పదహారువేల రూపాయల బంగారు తల్లి పథకాన్ని చంపేసి బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తెచ్చి లక్ష రూపాయలు మాత్రమే ఇవ్వడం దౌర్భాగ్యమన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీలను అర్హత కలిగిన ప్రతి ఇంటికి అమలు చేస్తామని చెప్పారు. 6 గ్యారంటీల అమల్లో ఎలాంటి పక్షపాతం ఉండదు. కాంగ్రెస్ కి కుంచిత మనస్తత్వం లేదు. అన్ని పార్టీల వారికి ఇస్తామని, కాంగ్రెస్ అందరి ప్రభుత్వముగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే గ్రామాల అభివృద్ధి

... ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి ... బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు



మధిర, నవంబర్6(మనం న్యూస్): మధిర మండలం లోని జాలిముడి, మల్లారం, రొంపిమల్ల గ్రామాల్లో రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగాలింగాల కమల్ రాజు వెళ్లిన ప్రతి గ్రామంలో హారతులు ఇస్తూ మహిళలు, గ్రామస్తులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని తద్వారా మధిర నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని కమల్ రాజు కోరారు. సోమవారం ఉదయం మధిర మండలంలోని జాలిముడి, మల్లారం, రొంపి మల్ల గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఓటర్లను ఆయన నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని మీరు అందించే గెలుపు తో మీ సేవకుడిగా అందరికీ అండగా నిలబడతానన్నారు. ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి రాజకీయ లబ్ధి కోసం హైదరాబాదులో ఉండే ఎమ్మెల్యే కావాలో లేదా మీ మధ్యనే ఉంటూ మధిర లో అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాలో నిర్ణయించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో భారతదేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు.కోతలు లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని ఏ సమయంలో రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మోసపు మాటలు చెప్పే కాంగ్రెస్ వాళ్ళ మాటలను నమ్మి ఓటేస్తే మరల కష్టాలను కొనితెచ్చుకున్న వాళ్ళమవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పట్టణాలతో పాటుగా పరిశుభ్ర వాతావరణం ఉండాలని ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లు అందించి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు.. ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు సహా సీసీ రోడ్ల నిర్మాణం ఇలా ఎన్నో మౌలిక సదుపాయాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు... ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. అయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించేందుకు లింగాల కమల్ రాజు గ్రామానికి చేరుకోగానే పెద్ద ఎత్తున మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు.

## సిపిఎం అభ్యర్థుల నామినేషన్లకు అగ్ర నాయకులు రాక

– 8న సత్తుపల్లి, 9న పాలేరు – ఖమ్మం, 10న మధిర – వైరా
– సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 6 (మనం న్యూస్): ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో సిపిఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, వారు 8, 9, 10 తేదీల్లో నామినేషన్లు వేస్తున్నారని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వేలాది మందితో ప్రదర్శన, ర్యాలీలు నిర్వహిస్తున్నామని, వీటికి పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, జయప్రదం చేయాలని కోరారు. నవంబర్ 8న సత్తుపల్లి నియోజకవర్గానికి సిపిఎం అభ్యర్థిగా మాచర్ల భారతి నామినేషన్ వేస్తారని తెలిపారు. నవంబర్ 9న పాలేరుకు తమ్మినేని వీరభద్రం, ఖమ్మం నియోజకవర్గానికి యర్రా శ్రీకాంత్ నామినేషన్ వేస్తారని తెలిపారు. నవంబర్ 10న మధిర నియోజకవర్గానికి పాలడుగు భాస్కర్, వైరా నియోజకవర్గానికి భుక్యా వీరభద్రం నామినేషన్ వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఎస్.వీరయ్య, చుక్క రాములు, సిఐటియు జాతీయ నాయకులు ఎం. సాయిబాబు హాజరవుతున్నారని, ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజాతంత్ర, లౌకిక శక్తులను గెలిపించండి

ఖమ్మం నియోజక వర్గ సమావేశంలో కూనంనేని




ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్): ప్రజాతంత్ర లౌకిక శక్తులను గెలిపించాలని ప్రజలను మరిచి పాలన చేస్తున్న పాలకులను ఓడించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. నవంబరు 30న జరగనున్న ఎన్నికల్లో అభివృద్ధి నిరోధక, అవినీతి పార్టీలకు, లౌకిక శక్తులకు మధ్య పోరాటం జరుగుతుందన్నారు. ఖమ్మం నియోజక వర్గ సమావేశం సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. బండి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి మతోన్మాదంతో వ్యవహరిస్తుంటే కెసిఆర్ నియంతలా పాలిస్తున్నారన్నారు. దేశ భవిష్యత్తు, వర్తమాన రాజకీయాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి ముందుకు సాగాలని సిపిఐ నిర్ణయించుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తో అవగాహనతో ముందుకు పోవాలని నిర్ణయించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. రాజకీయ అవగాహన మేరకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నడుచుకోవాలని ఆయన సూచించారు. పొత్తు ధర్మాన్ని అన్ని విధాలా పాటిద్దామని ఆయన కోరారు. కొత్తగూడెం నియోజక వర్గానికి సంబంధించి సిపిఐ అభ్యర్థిగా ఈనెల ఎనిమిదవ తేదీ ఉదయం 10 గంటలకు కొత్తగూడెంలో నామినేషన్ వేయనున్నట్లు సాంబశివరావు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నియోజక వర్గ కన్వీనర్ కె జానిమియా, నాయకులు పోటు కళావతి, మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, వెంకటాయపాలెం సర్పంచ్ రావెళ్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## బీమా కావాలంటే కెసిఆరే రావాలి

100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

పార్టీలోకి ఆహ్వానించిన రేగా కాంతారావు



మణుగూరు, నవంబర్ 6 (మనం న్యూస్) : ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పూల మార్కెట్ ఏరియాలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కెసిఆర్ బీమా పథకం ప్రతి ఇంటికి ధీమాగా మారబోతుందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు.

# రఘునాధపాలెం మండలాన్ని అభివృద్ధి చేసా...

## కాం(గ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు




**ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్):** సోమవారం సాయంత్రం రఘునాధపాలెం మండలం కోయంక బంజర గ్రామంలో మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు శ్రీ సీతా రాముల గుడిలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఆ తరువాత మూలగూడెం,మంగ్యాతండ,యన్వి.బంజర,రజబెల్లి నగర్, పంగిడి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు..ముఖ్యంగా మంగ్యాతండా గ్రామంలో ఎడ్ల బండి పై తుమ్మలను వూరేగించి తుమ్మలకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ నాడు ప్రజల ఇబ్బందులు చూడలేక ఖమ్మం అర్బన్ మండలంలో భాగమైన ఈ గ్రామాలను విడదీసి రఘునాథ పాలెం మండలం ఏర్పాటు చేశానని, విద్యుత్ సమస్యల నివారణ కోసం పంగిడిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించానని తెలిపారు. మండల ప్రజల త్రాగు నీరు ఇబ్బందిని చూడలేక పుట్టకోట వాటర్ ఫిల్టర్ బెడ్ నిర్మించి నలబై రెండు గ్రామాలకు త్రాగు నీరు అందించడం కోసం అన్ని గ్రామాల్లో వాటర్ ట్యాంకులు నిర్మించానన్నారు. మండల ప్రజలకు సాగునీరు అందించడం కోసం బుగ్గవాగు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ముప్పై కోట్ల రూపాయలు మంజూరు చేశానని , మంత్రి తట్టెడు మట్టి కూడా పోయలేదని, దానికి మంత్రి కంపెనీనే కాంట్రాక్టర్ అని, మరీ ఆ ముప్పై కోట్ల రూపాయలు ఎటు పోయాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి దుర్మార్గపు పాలన నుండి ప్రజలను విముక్తి చేయడం కోసమే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నన్ను ఈ నియోజవర్గం నుండి పోటీలో నిలబెట్టారని తెలిపారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీతా రామ ప్రాజెక్ట్ నీటి ద్వారా ఈ మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు...అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ స్కీముల్లో భాగమైన రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాపి, వరి పండించే రైతులకు గిట్టుబాటు ధర మీద అయిదు వందల రూపాయల బోనస్,మహిళలకు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహిళల ఖాతాల్లో ఇరువై అయిదు వందల రూపాయలు,మీ పిల్లల ఇంగ్లీష్ మీడియం చదువుల కోసం రగునాధపాలెం మండలంలో తెలంగాణ ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు...ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్,యంపిపి గౌరీ లాల్యా, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకోండ రాధా కిషోర్, ఎఐసిసి పరిశీలకులు అమర్జాన్, కార్పొరేటర్ మలీదు జగన్,కొంగర జ్యోతీర్మయి, గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాలోత్ రాము, మాలోత్ తారాబాయి, హరిసింగ్,రజబెల్లి,బాలాజీ,ఈర్లపుడి సర్పంచ్ దీప్లా,మంచుకొండ సర్పంచ్ రామ్మూర్తి నాయక్,యంపిటీసి సత్యం బాబు, మండల కాంగ్రెస్ నాయకులు గోప వెంకన్న పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ నా శ్వాసలో ఉంది..

## నా గుండెల్లో ఉంది : మంత్రి పువ్వాడ : మార్కెట్‌ను తరలించే ప్రసక్తే లేదని స్పష్టీకరణ



**ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్):** నా శ్వాసలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఉంది.. నా గుండెల్లోనూ ఉందని బిఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరం త్రీ టౌన్ లోని గ్రెయిన్ మార్కెట్ నందు పువ్వాడ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, కార్మికులు, వ్యాపారులను కలిసి బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడారు.. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఇక్కడే ఉంటుందని, కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఒక మహనుభావుడు ఇక్కడ నుండి మార్కెట్‌ను మద్దులపల్లికి తరలించాలని తీవ్ర ప్రయత్నం చేసిన దరిమిలా దానికి అడ్డుకట్ట వేశామన్నారు. నేను ఇక్కడ ఉన్నన్ని రోజులు ఇక్కడి నుండి మార్కెట్ తరలి వెళ్లదని స్పష్టం చేశారు. ఈ మార్కెట్ నా గుండెకాయ లాంటిదని, తనలో నుండి వేరు చేయడం కష్టం అన్నారు. నేను ఈ మార్కెట్ ఎప్పుడూ ఇక్కడే ఉంటామని, ఎక్కడికి పోమని తెలిపారు. నేను ఇక్కడే చదువుకున్న, ఇక్కడే పెరిగినా.. మీ మధ్యనే తిరిగిన నన్ను ఆదరించాలని కోరారు. నాపై నమ్మకంతో రెండు పర్యాయాలు నన్ను గెలిపించారని, ఈ సారి కూడా అదే ప్రేమ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్నికృష్ణా రావు, మెంతుల శ్రీశైలం, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, వేములపల్లి వెంకన్న, ఉప్పల రావు, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్, నున్నా మాధవరావు, దేవత అనిల్, ఏడ్లపల్లి సతీష్, మాటేటి నాగేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

# రాయిగూడెంలో 40 కుటుంబాలు కాంగ్రెస్లో చేరిక

## - పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**నేలకొండపల్లి, నవంబర్ 6(మనం న్యూస్):** మండలంలోని రాయిగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల 40 కుటుంబాల వారు సోమవారం రాత్రి కాంగ్రెస్ లో చేరారు. ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ గూటికి చేరిన వారిలో ఇద్దరు వార్డు సభ్యులు బోయిన విజయ లక్ష్మి, బల్లి వీరయ్య తో పాటు స్థానికులు తీగ రమణయ్య, మోక్షనందం, గాలం వీరబాబు, రామనాథం, తీగ రాములు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరనాధబాబు, శ్రీనివాస్ రెడ్డి, శాఖమూరి రమేష్, బోయిన వేణు, నంబూరి నరేష్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**భైరవుని పల్లిలో కోలాట వేడుక**

నెల రోజులపాటు ప్రత్యేక కోలాటం శిక్షణ తీసుకున్న మహిళలు, యువతులను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అభినందించారు. భైరవుని పల్లిలో సాంస్కృతిక వేడుకకు హాజరై ఉత్సాహపరిచారు.

# జె విఆర్ విద్యార్థులకు శిక్షణ శిబిరం



**సత్తుపల్లి నవంబర్ 06(మనం న్యూస్):** జెవిఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పి ఓస్ శ్రీ బంగారి శ్రీనివాస్ సరీన్ ఆధ్వర్యంలో పిల్లల కోసం తొలిమెట్ట్ అనే అంశం మీద సోమవారం శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉన్నత విద్యాశాఖ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయిలోని ఒకటి నుండి 5వ తరగతి వరకు దిగువ స్థాయి నైపుణ్యం కలిగిన 15 మంది విద్యార్థులను సూపర్ స్టూడెంట్స్ గా గుర్తించి వారికి జేవియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా ఉంటూ ఈ కార్యక్రమానికి రిజిస్టర్ అయిన ప్రత్యేక విద్యార్థులందరూ సమీప ప్రాంతాలలోని పాఠశాలలను ఎంచుకొని విద్యాబోధన చేయ్యాలని సూచించారు. దీని ద్వారా పాఠశాలలో డ్రాప్ అవుట్ శాతం తగ్గి హాజరు శాతం పెరుగుతుందని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ సరీన్ ఈ కార్యక్రమానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను ప్రదర్శిస్తూ విద్యార్థులచే అభ్యసనం చేయించారు. మరొక ప్రోగ్రాం ఆఫీసర్ బంగారి "నాట్ మీ బట్ యు" అనే నినాదంతో ప్రారంభించి "మనమందరం ఎవరికోసం - మనమందరం పిల్లల కోసం" అనే నినాదంతో ముగించారు. ఈ కార్యక్రమంలో పానెం రామచంద్రరావు ఎం. రాంబాబు, డా. ఎం. మాధవి, శ్రీనివాసరావు, శ్రీధర్, ప్రభావతి, రాజ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మీరందరూ సుభిక్షంగా ఉంటారు

## శ్రీమన్నారాయణ రామానుజ దేవానంద్ జీయర్ స్వామి మారుమూల ఏజెన్సీ గిరిజనులకు దుస్తుల పంపిణీ



**చర్ల,నవంబర్ 6 :(మనం న్యూస్):** తెలంగాణ సరిహద్దు మారుమూల ఏజెన్సీ అత్యంత అటవీ ప్రాంతమైన ఎర్రంపాడు లో శ్రీ శ్రీ శ్రీ త్రిడిండి శ్రీమన్నారాయణ రామానుజ దేవానద జీయర్ స్వామి సందర్శించారు..శ్రీ శ్రీ శ్రీ చిన్నజీయర్ స్వామి తిరు నాక్షత్రోపుట్టిన రోజు ఈ నెల 12న ) పురస్కరించుకొని చర్ల, కొత్తగూడెం, సిద్దిపేట, వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో గొత్తి కోయ పిల్లలకు.. ఆదివాసి మహిళ లకు రూ.1.50లక్షల విలువైన దుస్తులు.. చీరలు పంపిణీ చేసారు. ముందుగా ఆదివాసీలు తమ సాంప్రదాయ నృత్యాలతో స్వామివారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారు ఆదివాసీలకు మంగళ శాసనాలు చేశారు. మీ జీవితల్లో వెలుగులు నిండాలని స్వామివారు మంగళ శాసనలు చేశారు.. ముందుగా గొత్తి కోయలు స్వామి వారికి వారి సంప్రదాయ నృత్యాల తో ఆత్మీయ స్వాగతం పలికారు... గొత్తి కోయాలా తో కి కారణ్య మార్గంలోనే మూడు కిలోమీటర్ల మేర ఎర్రంపాడు అటవీ గ్రామానికి నడుచుకుంటూ వెళ్లారు... కార్యక్రమంలో జీయర్ మఠం అధ్యక్షులు గట్టు వెంకటా చార్యులు, వికాస తరంగిణి భాద్యులు రమాదేవి, గుంజి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మట్టా రాగమయికి టికెట్ రావడంతో సంబురాలు



**కల్లూరు టౌన్, నవంబర్ 6(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 3 వలిస్టు లో ప్రకటించడం తో కాంగ్రెస్ శ్రేణులు,మట్టా దయానంద్ వర్గీయులు సోమవారం రాత్రి సంబురాలు జరుపుకున్నారు.కల్లూరు మెయిన్ సెంటర్ లో బాణ సంచా కాల్చి ,స్వీట్స్ పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# పచ్చని చెట్టు లాంటి నేను ఉండగా పరాయి

(మొదటి పేజీ తరువాయి) కోరారు. కందాళ తిరుగుతున్న ప్రతి గ్రామంలో ప్రజలు నీరాజనాలు పలికారు, పూల వర్షం కురిపించారు, హారతులు పట్టారు, కారు గుర్తుకు ఓటేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కేపల్లి కాలనీ సర్పంచ్ రాయబార రమేష్, ఎంపీటీసీ కందుల వెంకటనారాయణ,ఎంపీపీ శ్రీనివాసరావు, డిసిబి డైరెక్టర్ శేఖర్రావు, జడ్పిటిసి బేబీ శేఖర్, మల్లిడి వెంకటేశ్వరరావు , రామసాయం బాలకృష్ణారెడ్డి, చాట్ల పరుశురాం, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య,ఆసిఫ్ పాషా, నలబోలు చంద్రారెడ్డి ,పడిశాల గోపి, తదితరులు పాల్గొన్నారు.

**గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన 12 ,కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక**

బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు, స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వ్యక్తిగత సహాయ సహకారాలకు ఆకర్షితులై, గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పరకాల వెంకన్న, మట్టే లింగయ్య,నాగయ్య,జిల్లా వెంకన్న,చేరుకుపల్లి వెంకటయ్యతో పాటుగా 12 కుటుంబాలు కూసుమంచి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.

మంగళవారం | ఖమ్మం
07 11 2023
Follow : @Manamnews
మనం 13

# మనం
# మహబూబాబాద్

# మున్సిపాలిటీలో ఓటింగ్ శాతం పెరగాలి : కలెక్టర్ శశాంక




**మహబూబాబాద్, నవంబర్ 6(మనం ప్రతినిధి):** మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఓటింగ్ శాతం పెరగాల్సిన అవసరం ఉందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ నోడల్ అధికారి కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలు ఆధికారులు సిబ్బంది పాల్గొనగా జిల్లా కలెక్టర్ స్వీప్ కార్యక్రమ ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక ఓటు శాతం నమోద మహబూబాబాద్ మున్సిపాలిటీలో కేవలం 60% గానే ఓటు నమోదు అయిందని ఇది సామాజక రుగ్మతగా పేర్కొన్నారు.ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు దినసరి పనుల నిమిత్తం వలస పోయే ప్రజలు ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించు కోవాలన్నారు ఎన్నికలలో ఒత్తిడితో ప్రలోభావాలకు లొంగిపోరాదని ఐదేళ్ల భవిష్యత్తు తాత్కాలిక తాయిలాలకు తాకట్టు పెట్టడం సమంజసం కాదన్నారు మనం కోరుకున్నవి మన భవిష్యత్తు పురోగతి ఆశలు అనుకున్నట్లు నెరవేరాలంటే మన ఓటు హక్కు మనం వినియోగించుకోవాలన్నారు మహబూబాబాద్ నియోజకవర్గంలో 283 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 113 పోలింగ్ స్టేషన్లు మహబూబాబాద్ మండలం మున్సిపాలిటీలో ఉన్నాయన్నారు. 100% ఓటింగ్ నమోదుకు ప్రతి ఒక్కరూ నైతికంగా బాధ్యతగా కలిసి పనిచేస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యధిక ఓటింగ్ నమోదు కొరకు చేపట్టిన ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అండర్ బ్రిడ్జి మీదుగా కోర్టు వరకు కొనసాగింది. కోర్టు వద్ద ఓటర్ నమోదుకు ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమాల ఫ్లెక్సీల నుండి కలెక్టర్ యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా ఓటు ప్రతి ఒక్కరూ వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య జడ్పీ సీఈవో రమాదేవి జిల్లా ఎన్నికల అధికారులు సిబ్బంది కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన కలువల గౌడ సంఘం

**కేసముద్రం నవంబర్ 6 (మనం న్యూస్ ):** కల్వల గ్రామ గౌడ సంఘానికి వాచ్ మెన్ గా పని చేస్తున్న గ్రామానికి చెందిన చుక్క ఉప్పలయ్య నవంబర్ 2 వ తేదీన మరణించగా అతని దశ దిన కర్మలకు సహాయంగా రూ.40 వేలను గౌడ సంఘం నుండి ఉప్పలయ్య కుమారుడు, కుటుంబ సభ్యులకు సోమవారం అందించారు. చిన్నప్పటి నుండి గౌడ సంఘానికి పనిచేస్తున్న ఉప్పలయ్య మరణించడం బాధాకరమని గౌడ సంఘం ప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్వల గ్రామ సొసైటీ అధ్యక్షుడు ఓరుగంటి వెంకన్న, మాజీ సర్పంచ్ చింతనూరి పెద్ద వెంకన్న, కేజికేఎస్ జిల్లా నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, మాజీ మండల వైస్ ఎంపిపి మూరగుండ్ల అనంతరాములు, గౌడ సంఘ సభ్యులు చిర్రగాని సాయిలు, మడత నారాయణ, చిర్రగాని యాదగిరి, చింతనూరి చిన్న వెంకన్న, గండి శ్రీనివాస్, చిర్రగాని బిక్షం, కదిర యాకయ్య, వేముల రవి, డోనికెని యుగేందర్, చిర్రగాని వెంకన్న, కొమురయ్య, ఉప్పలయ్య కుమారుడు అబ్రహం, జల్లే ఉప్పలయ్య పాల్గొన్నారు.



## 12-డి తప్పనిసరిగా పొందాలి...కలెక్టర్ శశాంక.

**మహబూబాబాద్ నవంబర్ 06( మనం ప్రతినిధి):-** నవంబర్ 30వ తేదీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా దివ్యాంగులు 80 సంవత్సరములు దాటిన వయవృద్ధులు ఇంటి వద్ద నుండి ఓటు హక్కు పొందాలంటే భారత ఎన్నికల సంఘం ఆదేశముల మేరకు 12-డి ఫారం తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు 80 సంవత్సరములు దాటిన వయోవృద్ధులు12 -డి ఫారం పొందేందుకు నేడు ఆఖరి గడువుగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అన్నారు. నవంబర్ 7వ తేదీ వరకు మాత్రమే 12 డి... ఫారం పొందేందుకు గడువు నిర్దేశించి ఉన్నారు. కావున దివ్యాంగులు, వయవృద్ధులు బిఎల్ఓ లను సంప్రదించాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా....
### స్వతంత్ర అభ్యర్థి నానావత్ భూపాల్ నాయక్.

**మరిపెడ, నవంబర్ 6(మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని కిసాన్ పరివార అధినేత స్వతంత్ర అభ్యర్థి నానావత్ భూపాల్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో అధిక శాతం గిరిజనులు నిరుద్యోగులు ఉన్నందున వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు .బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. నా గెలుపుకు ఉద్యోగులు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి వై గిరి, రంగన్న గౌడ్, వెంకటేశ్వర్లు ,రాజేష్, వెంకన్న, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## భూపాల్ నాయక్ పై కేసు నమోదు

**మరిపెడ, నవంబర్ 6(మనం న్యూస్):-** స్వతంత్ర అభ్యర్థి భూపాల్ నాయక్ నామినేషన్ వేసే సందర్భంలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ఎక్కువ మందితో ర్యాలీ తీసి ప్రజలకూ ప్రయాణికులకు ఆటంకం కలిగించినందుకుగాను ఏడెల్లి వెంకన్న భూపాల్ నాయక్ లపై మరిపెడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని అన్నారు. రాజకీయ నాయకులు సభలకు సమావేశాలకు పర్మిషన్ తీసుకుని నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండాలి వారి వెంట ఎస్సైలు జీనత్ కుమార్, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.



## భార్యను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన వ్యక్తి అరెస్ట్
### -కేసును చేధించిన సి ఐ, ఎస్ఐలను అభినందించిన డిఎస్పీ
### -కేసు వివరాలను వెల్లడించిన తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వర బాబు

**దంతాలపల్లి, నవంబర్ 06 (మనం న్యూస్):** పోలీస్ స్టేషన్ పరిధిలోని తూర్పు తండ గ్రామంలో భార్యను చంపి ఆత్మ హత్య గా చిత్రీకరించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వర బాబు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలిపారు. తూర్పుతండాకు చెందిన గూగులోతు సారమ్మ ,భర్త రాజేందర్ వేధింపుల వల్ల ఉరేసుకుని చనిపోయింది. ఈ మృతిపై అనుమానం ఉన్న ఆమె తండ్రి అయినా భూక్యా బిచ్చ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. చనిపోయిన గుగులోత్ సారమ్మా శవం పై శవ పంచనామా నిర్వహించి, అట్టి శవం ను మహబూబాబాద్ జనరల్ గవర్నమెంట్ డాక్టర్ తో పోస్టుమార్టం చేయించారు. రిపోర్ట్ ఆధారంగా జరిగింది ఆత్మహత్య కాదు హత్య గా నిర్ధారించుకుని ఘటన కారణమైన గుగులోతు రాజేందర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయట పడింది. సోమవారంరోజు తొర్రూర్ సి ఐ సత్యనారాయణ, భార్య ని హత్య చేసిన గుగులోత్ రాజేందర్ ని దంతలపల్లి లో ఆరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈకేస్ ను చెందించిన ఎస్ఐ రమేష్ బాబు, సీ ఐ సత్యనారాయణ ను తొర్రూరు డిఎస్పీ అభినందించారు.






## బిఎస్పి అభ్యర్థి నామినేషన్

**మహబూబాబాద్, నవంబర్ 06 (మనం న్యూస్):** అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల లో మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి బిఎస్పి అభ్యర్థిగా గుగులోతు శేఖర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశాడు. నెల్లికుదురు మండలం జామ తండా నుండి గూగులోతు శేఖర్ నాయక్ బైక్ ర్యాలీ ద్వారా నెల్లికుదురు మండల కేంద్రంలోబహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్,డా బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి బైక్ ర్యాలీ గా మహబూబాబాద్ పట్టణానికి చేరుకున్నారు. కోర్టు ముందు డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూల మాల వేసి అనంతరం మహబూబాబాద్ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ , మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి ఉపేందర్, జిల్లా ఈసీ మెంబర్ తప్పెట్ల చాణక్య పాస్టర్ అబ్రహం మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ దార ప్రసాద్ రావు, జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, మహబూబాబాద్ జిల్లా సీనియర్ నాయకులు పాల్వాయి బుచ్చి రాములు, మహబూబాబాద్ బి ఎస్ పి పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు నాగరాజ్ తోకల ఉపాధ్యక్షులు రేవంత్ నాయక్ కార్యదర్శి సీతా, సాయికిరణ్, గూడూరు మండల అధ్యక్షులు హేమంత్, గుజ్జులూరి నరేష్, భగవాన్ , రవీందర్, అనిల్, సురేష్, బాలాజీ , సాగర్, శ్రీను, పాల్గొన్నారు .

## అతిథి అధ్యాపకుల పోస్టుల ధరఖాస్తులకు అహ్వానం

**మహబూబాబాద్, అక్టోబర్.06(మనం ప్రతినిధి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడ బంగ్లా యందు ఎకనామిక్స్ సబ్జెక్ట్ బోధించుటకు అతిథి అద్యాపకుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఏ. కవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారు పిజి లో సంబధిత సబ్జెక్ట్ లో 55 శాతం మార్కులు నెట్ సెట్ పీ హెచ్ డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని అన్నారు. ఇట్టి ధరఖాస్తులను నవంబర్ 07. 2023 మంగళవారం సాయంత్రం 4 :30 గం.లలోపు కళాశాలలో ఇవ్వాలని సమయానికి ఎవరైనా ఇవ్వలేక పోయిన మరుసటి రోజు నవంబర్ 08.2023 బుధవారం ఉదయం 10 గంటలలోపు మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేరుగా తమ దరఖాస్తులు ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. సకాలంలో సమర్పించిన ధరఖాస్తుదారులందరికి మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 08 2023 బుదవారం ఉదయం 10:30 గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందని ప్రిన్సిపల్ తెలియజేశారు.